విశాఖపట్టణం
మంగళవారం 11 ఆగస్టు 2026

For a pure tomorrow..

# జయజయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:199 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## పీపీపీ పాలసీ ఖరారు

భారీ పెట్టుబడులే లక్ష్యంగా రూపకల్పన

మూలధన అవసరాలకు వీజీఎఫ్ ద్వారా భర్తీ

2



## రూ. 50 వేల సున్నా వడ్డీ రుణాలు

క్వింటాకు రూ. 1000 అదనపు సాయం

పొగాకు రైతులకు ప్రభుత్వం ప్రతిపాదనలు

# మాజీ సైనికులకు విముక్తి

22ఏ నుంచి వారి భూముల తొలగింపు

డి నోటిఫికేషన్ ను సులభతరం చేయాలి

అసైన్డ్ భూములను పట్టా భూములుగా వర్గీకరించాలి

ఆర్డీఓలకు అక్కడికక్కడే ఆదేశాలు

సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన





(ఏలూరు - జయజయహే)

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మొదట స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ 22ఏ బాధితులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ భూ, రెవెన్యూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మాజీ సైనికులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం తమకు ప్రభుత్వం అందించిన భూములు 22ఏ జాబితాలో చేర్చడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను విన్న సీఎం చంద్రబాబు.. సంబంధిత భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా డీ నోటిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేసేలా ఆర్డీఓకు అధికారాలను కల్పించాలని సూచించారు. అలాగే అసైన్డ్ భూములను పట్టా భూములుగా వర్గీకరించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు చంద్రబాబు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తమ భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్నేళ్లుగా తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ముఖ్యమంత్రికి లబ్ధిదారులు వివరించారు. గతంలో ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం ..మిగతా 2లో



## అసెంబ్లీ ముట్టడికి వైసీపీ స్కెచ్

డీఎస్సీ అక్రమాలపై ఆందోళన ఉధృతం

జగన్ వ్యూహాత్మక ఎత్తుగడ

(తాడేపల్లి - జయజయహే)

డీఎస్సీలో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆందోళనలు చేస్తోంది. డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తై ఏడాది దాటిపోయింది. అయినా నీట్‌పై సీజేపీ చేపట్టిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇక్కడ పోరుబాట పట్టింది. మొదట్లో దీన్ని ఆ పార్టీ నేతలే సీరియస్‌గా తీసుకోలేదు. వారు చేసిన ఆరోపణలపై విద్యాశాఖాధికారులు కేస్‌లు వారీగా వివరణ ఇచ్చారు. నీట్ లీకేజీలో ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించడంలో సీజేపీ విజయవంతమైంది. జెన్జీలు చేపట్టిన పోరు విజయవంతం కావడంతో వైసీపీలో కదలిక వచ్చింది. అందుకే వారు చేసిన పోరాటాన్ని రాష్ట్రంలో మక్కీకి మక్కీ దించేస్తున్నారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైసీపీ చేస్తున్న రోజు రోజుకు ఉద్ధృతం చేస్తోంది. జెన్‌జీలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాని రాజీనామాకు పట్టుబడితే వైసీపీ వాళ్లు ..మిగతా 2లో

# పోలవరం నిర్మాణం గడుపు పెంపు

2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి...ఫేజ్ 1 పూర్తి చేసి నీరు విడుదల చేస్తాం... కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దశాబ్దాల కల పోలవరం ప్రాజెక్టు.. ఈ ప్రాజెక్టు నిర్మాణం 2027 మార్చి నాటికి పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు ఫేజ్1 పూర్తికి గడువును మరో ఏడాది పొడిగించినట్లు కేంద్రం స్పష్టం చేసింది. రాజ్యసభలో ఎంపీ ఆర్ కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పోలవరం ఫేజ్-1 పూర్తికి గడువు 2027 మార్చి నాటికి పొడిగించారు. గతంలో 2026 మార్చి నాటికి ఫేజ్ 1 పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇంకా తుది దశలో ఉన్నాయని నిర్మాణ గడువును మరో ఏడాది పొడిగించారు. కేంద్ర సహాయం ఫేజ్ 1కే పరిమితమని, అయితే సివిల్ పనులు ఫుల్ రిజర్వాయర్ లెవల్ 45.72 మీటర్ల వరకు కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. పవర్ హౌస్ ఖర్చు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని తెలిపారు. ప్రాజెక్టు పనులు షెడ్యూల్ ప్రకారం సాగుతున్నాయని, 2027 నాటికి ఫేజ్ 1 ..మిగతా 2లో



## జార్ఖండ్‌లో విద్యార్థుల భారీ ఆందోళన

సీబీఐ విచారణకు విద్యార్థుల డిమాండ్

పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ కెనాన్లు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో భారీగా అక్రమాలు జరిగాయంటూ వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి చేపట్టిన ఆందోళనలతో రాజధాని రాంచీ తీవ్రంగా ప్రకంపించింది. పరీక్షల లీకేజీలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వం విద్యార్థుల ప్రతినిధులతో జరిపిన మూడో విడత చర్చలు సైతం విఫలం కావడంతో, 8 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నేత దేవేంద్ర నాథ్ మహతో అంబులెన్స్‌లోనే అసెంబ్లీ మార్చ్‌లో పాల్గొనడం ...మిగతా 2లో

## రాజధానిలో కీలక ప్రాజెక్టులు

13న సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభోత్సవం

ఎమ్మెల్యేల క్వార్టర్స్ కు శ్రీకారం

సన్నహాలు చేస్తున్న ప్రభుత్వం

అమరావతి పునర్నిర్మాణంలో కీలక మైలురాయి

(అమరావతి - జయజయహే)

రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో మరో కీలకమైన మైలురాయి ఆవిష్కృతమవుతోంది. ఈ నెల 13వ తేదీన సీఎం చేతుల మీదుగా.... రాజధాని ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు (సబ్ ఆర్టీరియల్ జు3 రోడ్డు)తో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాలను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనను పురస్కరించుకుని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ), ఏపీ సీఆర్‌డీఏ మరియు గుంటూరు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారైన నేపథ్యంలో సోమవారం అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి, ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్, గుంటూరు జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో



## నోరు అదుపులో పెట్టుకోండి

ఇష్టానుసారం మాట్లాడొద్దు.. లిమిట్స్ క్రాస్ చేయవద్దు

బాలినేని, దామచర్లపై అధిష్టానాలు ఆగ్రహం



అమరావతి - జయజయహే)

బాలినేని, దామచర్ల వివాదంపై ఇరుపార్టీల అధిష్టానాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఒంగోలు నియోజకవర్గంలో జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మధ్య చోటుచేసుకున్న వివాదంపై కూటమి పార్టీల అధిష్టానాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరు నేతల పరస్పర ఆరోపణలు కూటమి ప్రతిష్టకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని ఆదేశించాయి. ఏది పడితే అది మాట్లాడకూడదని, లిమిట్ క్రాస్ చేయవద్దని తక్షణమే స్వస్తి చెప్పాలని జనసేన, టీడీపీ హైకమాండ్స్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. ఈ పరిణామాలపై కూటమి పక్షాల సమన్వయ కమిటీ సభ్యులు అత్యవసరంగా ఒక టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ..మిగతా 2లో

## విశాఖలో సంఘ్ బైఠక్

19 నుంచి 21 వరకు సమావేశాలు

హాజరుకానున్న ఆర్ ఎస్ ఎస్ అగ్రనేతలు

పలు కీలకాంశాలపై చర్చ



2

## మళ్లకు మనీ లాండరింగ్ ఉచ్చు

చిట్‌ఫండ్ కేసులో ఈడీ కీలక చర్యలు

రూ.1.01 కోట్ల నగదు స్వాధీనం

182 బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్... ఆరు లగ్జరీ కార్లు స్వాధీనం

(విశాఖపట్నం- జయజయహే)





చిట్‌ఫండ్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక చర్యలు చేపట్టింది. విశాఖపట్నం, హైదరాబాద్‌లోని ఐదు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో రూ.1.01 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. 182 బ్యాంకు ఖాతాలను, ఆరు లగ్జరీ కార్లను ఫ్రీజ్ చేసినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు సంబంధించిన వ్యవహారాలపై జరుగు తున్న ..మిగతా 2లో

For a pure tomorrow.. జయహో

# పోలవరం నిర్మాణం గడుపు పెంపు

మొదటి పేజీ తరువాయి...

పూర్తి చేసి నీరు విడుదల చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని కేంద్రం తెలిపింది.

గత ఐదేళ్లలో 12,620.53 కోట్లు విడుదల చేసిన కేంద్రం

పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను బిల్లుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఈ మేరకు గత ఐదు సంవత్సరాల్లో (2021-26) కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు మొత్తం రూ.12,620.53 కోట్లు విడుదల చేసింది. 2021-22 లో రూ.1,898.80 కోట్లు ,2022-23లో రూ.1,671.23 కోట్లు ,2023-24 లో రూ.727.88 కోట్లు ,2024-25 లో రూ.5,512.40 కోట్లు, 2025-26లో రూ.2,810.22 కోట్ల నిధులు విడుదల చేసింది. ఇప్పటికే ఫేజ్-1 సవరించిన అంచనా వ్యయం రూ.30,436.95 కోట్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో బ్యాలెన్స్ సెంట్రల్ గ్రాంట్ రూ.12,157.53 కోట్లుగా ఉంది.

**పోలవరం పనుల పురోగతి -- నిర్మాణ పనులు**

పోలవరం ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని కేంద్రం తెలిపింది. స్పిల్‌వే, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్ పనులు దాదాపు పూర్తి దశలో ఉన్నాయి. మిగిలిన కీలక పనులు గ్యాప్-1, గ్యాప్-2 ప్రధాన డ్యామ్ నిర్మాణం, భూసేకరణ, పునరావాసం,కొనసాగుతున్నాయి. స్పిల్‌వే (స్ట్రక్చర్) ఎర్త్‌వర్క్ 96.87 శాతం, కాంక్రీట్ పనులు 98.84 శాతం పూర్తయ్యాయి. స్టీల్ వర్క్ 92.95 శాతం పూర్తయ్యాయి. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ కనెక్టివిటీస్ లో ఎర్త్‌వర్క్ 75.56 శాతం, కాంక్రీట్ వర్క్ 81.99 శాతం, స్టీల్ వర్క్ 81.31 శాతం పూర్తయింది. ఇక ప్రధాన కాలువల ఎర్త్‌వర్క్ 98.96 శాతం, కాంక్రీట్ పనులు 88.44 శాతం, స్టీల్ వర్క్ 55.68 శాతం పూర్తయినట్లుగా కేంద్రం తెలిపింది

**నిర్వాసితులకు అండగా ఉన్నాం**

పోలవరం నిర్వాసితుల విషయంలో ప్రభావితమయ్యే కుటుంబాల్లో ఇప్పటివరకు 17,892 కుటుంబాల తరలింపు పూర్తయింది. మొత్తం ప్రాజెక్టు నిర్వాసితుల సంఖ్య 96,660 కుటుంబాలుగా కేంద్రం తెలిపింది. ఇప్పటివరకు రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ ప్యాకేజ్ కింద రూ.1,373.01 కోట్లు చెల్లించినట్లు, మొత్తం రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ పనులకు సుమారు రూ.1,581 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. కేంద్రం ఇచ్చిన ఈ సమాధానం ద్వారా పోలవరం ప్రాజెక్టు పురోగతి, నిధుల విడుదల, నిర్వాసితుల పునరావాసం వివరాలు స్పష్టమయ్యాయి.

# మాజీ సైనికులకు విముక్తి

మొదటి పేజీ తరువాయి...

లభించలేదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం ద్వారా తమ భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావుపేట, వైవాక, గురవయ్యపాలెం, ఉనికిలి, కలిదిండి గ్రామస్తులతో సీఎం మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో అధికారులు ఉనికిలి, కలిదిండి, వైవాకలోని 830 గ్రామాలకు సంబంధించి 2,745 ఎకరాలను రిజిస్ట్రేషన్‌కు విముక్తి కలిగించారు. దీంతో ఇప్పటి వరకు జిల్లాలో 4,977 ఎకరాలు 22ఏ నుంచి ప్రభుత్వం తొలగించింది. ఈ ప్రక్రియ అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్ధిదారులకు 1బి అడంగల్ ప్రతులను అందజేశారు. భూ సమస్యలను స్వయంగా విని, సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చి సమస్య పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నోరు అదుపులో పెట్టుకోండి

మొదటి పేజీ తరువాయి...

టీడీపీ తరఫున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొనగా... జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లు హాజరయ్యారు. వారికి ఏమైనా సమస్యలు, ఏదైనా ఆరోపణలు చేయాలంటే మొదట పార్టీల అధిష్టానం దృష్టికి తీసుకురావాలని ఇద్దరు నేతలకు కమిటీ సూచించింది. నాయకులకు ఏవైనా ఫిర్యాదులు లేదా ఆరోపణలు ఉంటే నేరుగా పార్టీల అధినాయకత్వం దృష్టికి తీసుకురావాలి తప్ప బహిరంగంగా పరస్పర విమర్శలు చేసుకోవద్దని కమిటీ స్పష్టం చేసింది. అనంతరం టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు ఫోన్ చేసి లైన్ దాటవద్దని సూచించారు. జనసేన అగ్రనేతలు బాలినేని శ్రీనివాసరెడ్డితో సంప్రదింపులు జరిపారు. ఇద్దరు నేతలూ పూర్తి సంయమనం పాటించాలని, భవిష్యత్తులో ఇటువంటి వివాదాలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. లిమిట్ క్రాస్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, చర్యలు తీసుకుంటామని పార్టీ పెద్దలు సూచించారు.

**దామచర్లపై బాలినేని ఆరోపణలు**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌పై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఒంగోలు మున్సిపాలిటీలో రూ.8.5 కోట్ల గల్లంతుపై దామచర్ల సమాధానం చెప్పాలని, ఇరువురిపై సీఎం చంద్రబాబుతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణానికి మరియు స్వతంత్రంగా పోటీకి తాను సిద్ధమని సవాల్ విసిరారు. జనసేన మద్దతు లేకపోతే దామచర్ల గెలిచేవారా అని ప్రశ్నించారు.

**దామచర్ల స్ట్రాంగ్ కౌంటర్**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి విమర్శలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. బాలినేని అక్రమాలపై కరపత్రాలు ముద్రిస్తే పుస్తకాలు సరిపోవని, కూటమిలో విభేదాలు సృష్టించేలా ఆయన వ్యవహరిస్తున్నారని అన్నారు. జనసేనను అడ్డుపెట్టుకుని వైసీపీ నేతలకు పనిచేస్తున్నారని, గతంలో వైకాపా ప్రభుత్వంలో తండ్రీకొడుకులు రౌడీయిజం చేస్తూ కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. బాలినేనికి ధైర్యముంటే తన అక్రమాలపై కాణిపాకంలో ప్రమాణం చేయడానికి రావాలని సవాల్ విసిరారు. బాలినేని వియ్యంకుడి ఆక్రమణలోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజలకు కమ్యూనిటీ హాల్‌గా కేటాయిస్తామని స్పష్టం చేశారు.

# పీపీపీ పాలసీ ఖరారు

(అమరావతి - జయజయహే)

ప్రభుత్వం పీపీపీ(పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పాలసీ -2026ను విడుదల చేసింది. స్వర్ణాంధ్ర విజన్-2047కు అనుగుణంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. రవాణా, లాజిస్టిక్స్, పోర్టులు, విమానాశ్రయాలు, పట్టణ మౌలిక వసతులు, వైద్యం, విద్య, పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధనం, పర్యాటకం తదితర రంగాల్లో పీపీపీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ.1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టుల పైప్‌లైన్ ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్ల స్టేట్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ను ప్రభుత్వం కేటాయించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక మూలధన అవసరాలను వీజీఎఫ్ ద్వారా సర్కార్ భర్తీ చేయనుంది. ప్రాజెక్టుల ప్లానింగ్, అప్రైజల్, ప్రొక్యూర్‌మెంట్, అమలు, పర్యవేక్షణకు స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభ దశలో ఆర్థికంగా లాభదాయకంగా లేని, భవిష్యత్తులో ఆదాయాన్ని సమకూర్చే అవకాశం ఉన్న ప్రాజెక్టులకు ప్రాజెక్ట్ వయబిలిటీ బ్రిడ్జి ఫండ్ ద్వారా వడ్డీలేని రుణాన్ని అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రైవేట్ రంగ పెట్టుబడులు, సాంకేతిక నైపుణ్యం, నిర్వహణ సామర్థ్యాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. నాణ్యమైన ప్రజా సేవలను అందించడంతో పాటు పెట్టుబడిదారులకు అనుకూలమైన మౌలిక వసతుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పీపీపీ విధానాలను పరిశీలించడంతో పాటు, సంబంధిత స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పాలసీని రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు పీపీపీ పాలసీ-2026ను అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# మళ్లకు మనీ లాండరింగ్ ఉచ్చు

మొదటి పేజీ తరువాయి...

మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగానే ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. వెల్‌ఫేర్ గ్రూప్ ప్రజల నుంచి వివిధ పథకాల పేరుతో నిధులు సమీకరించినట్లు గతంలో నమోదైన కేసుల్లో ఆరోపణలు ఉన్నాయి. నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ రికార్డుల ప్రకారం, సంస్థ పలు పథకాల ద్వారా ప్రజల నుంచి నిధులు సమీకరించి, మెచ్యూరిటీ సమయంలో రాబడులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. 2009 నుంచి 2014 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల్లో వేలాది మంది పెట్టుబడిదారుల నుంచి అధిక రాబడుల పేరుతో డిపాజిట్లు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో స్కామ్ విలువ సుమారు రూ.1,200 కోట్ల నుంచి రూ.3,000 కోట్ల వరకు ఉండొచ్చని వివిధ నివేదికల్లో పేర్కొన్నారు. 2021లో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ అధికారులు మళ్ల విజయ ప్రసాద్‌ను అరెస్టు చేసిన విషయం కూడా అప్పట్లో వార్తల్లోకి వచ్చింది. తాజా సోదాల్లో లభించిన నగదు, బ్యాంకు ఖాతాలు, వాహనాలు, ఇతర ఆస్తులకు సంబంధించిన వివరాలను ఈడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. పెట్టుబడిదారుల నుంచి సమీకరించిన నిధులు ఏయే మార్గాల్లోకి మళ్లించారనే అంశంపైనా దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# రూ. 50 వేల సున్నా వడ్డీ రుణాలు

(అమరావతి - జయజయహే)

పొగాకు రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు ప్రకటించింది. ప్రతి పొగాకు రైతుకు రూ.50,000 చొప్పున సున్నా వడ్డీతో రెండేళ్ల కాలపరిమితికి రుణం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. దీనితో పాటు ప్రభుత్వం తరఫున క్వింటాల్ పొగాకుపై రూ.1,000 అదనపు సాయం అందజేస్తామని, పంట విక్రయించిన 9 రోజుల్లోనే డబ్బు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితో పాటు ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, పొగాకు బోర్డు ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. వచ్చే సీజన్‌లో పొగాకు ఉత్పత్తిని 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గ్రేడింగ్ పేరుతో వ్యాపారులు రైతులను మోసం చేయకుండా అడ్డుకునేందుకు ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. నాణ్యత ఆధారంగానే సరైన ధర దక్కేలా ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని చెప్పారు. పొగాకు విక్రయించిన 9 రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లోకి సొమ్ము జమ అయ్యేలా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గత వైకాపా పాలనలో పొగాకు మద్దతు ధరలు ఘోరంగా పడిపోయినా వైయస్ జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 11 మిలియన్ కిలోల పొగాకు మాత్రమే కొనుగోలు చేశారని గుర్తుచేశారు. తెలుగుదేశం పాలనలోనే పొగాకు రైతులకు ఎల్లప్పుడూ న్యాయం జరిగిందని, ఈ వాస్తవాన్ని రైతులు గుర్తించాలని కోరారు. నాణ్యత సాకుతో వ్యాపారులు ధరలు తగ్గించి రైతులను నిలువుదోపిడీ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# విశాఖలో సంఘ్ బైఠక్

(విశాఖపట్నం - జయజయహే)

విశాఖపట్నం జిల్లా గుడిలోవ వేదికగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రేరణతో పనిచేస్తున్న వివిధ అనుబంధ సంస్థల అఖిల భారత సమన్వయ బైఠక్ జరగనుంది. ఈ నెల 19 నుంచి 21 వరకు మూడు రోజుల పాటు ఈ కీలక సమావేశాలు జరగనున్నట్లు ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. సామాజిక జీవితంలోనూ, ప్రజా చైతన్యం కార్యక్రమాల్లోనూ నిరంతరం క్రియాశీలకంగా పనిచేస్తున్న దాదాపు 32 సంఘ పరివార్ అనుబంధ సంస్థలు ఈ భేటీలో పాల్గొననున్నాయి. ఆయా సంస్థల అఖిల భారత అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘటన్ మంత్రులతో పాటు ముఖ్యమైన కార్యవర్గ సభ్యులు ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించనున్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్, భారతీయ కిసాన్ సంఘ్, భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, అఖిల భారత విద్యార్థి పరిషత్, సక్షమ్, రాష్ట్రీయ సేవికా సమితి తదితర ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఇందులో భాగస్వాములు కానున్నారు.

**సమావేశంలో చర్చించే ప్రధాన అంశాలు..**

వివిధ రంగాల్లో పనిచేస్తున్న అనుబంధ సంస్థల మధ్య సహకారం, సమన్వయాన్ని మరింత ప్రభావవంతంగా మార్చడం. ప్రజా సంక్షేమం -- విధాన నిర్ణయాలు: ప్రజారోగ్యం, సంక్షేమం, విధానపరమైన అంశాలపై చర్చలు జరపడం. దేశంలో జనాభా సమతుల్యత లోపించడం వల్ల కలిగే పరిణామాలపై సమీక్ష. యువతను వ్యసనాల నుంచి దూరం చేసి, నవసమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం. భారతీయ అభివృద్ధి నమూనా: సమాజంలో ధార్మిక, సామాజిక మార్పుల కోసం పంచ పరివర్తన్ అమలు, దేశీయ దృక్పథంతో కూడిన అభివృద్ధి అంశాలపై లోతైన చర్చలు.

**హాజరుకానున్న ఆర్ఎస్ఎస్ అగ్రనేతలు**

ఈ మూడు రోజుల సమన్వయ సమావేశాల్లో ఆర్ఎస్ఎస్ పరమ పూజనీయ సర్సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్, సర్ కార్యవాహ్ దత్తాత్రేయ హోసబలే సహా పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా సామాజిక మార్పు, జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై ఈ భేటీలో దిశా నిర్దేశం చేయనున్నారు.

# రాజధానిలో కీలక ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి...

సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులు, గుంటూరు జిల్లా పాలనా సిబ్బందితో కలిసి వారు స్టీల్ బ్రిడ్జి ప్రాంతాన్ని, సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బకింగ్‌హామ్ కెనాల్ వద్ద చేపడుతున్న బ్యూటిఫికేషన్ పనులు, గుంటూరు ఛానెల్, కొండవీటివాగులపై జరుగుతున్న తుది నిర్మాణ పనులను సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పనులన్నీ నిర్దేశిత సమయానికి పూర్తి చేసి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**కీలకంగా 'సీడ్ యాక్సెస్ రోడ్డు' - విశేషాలు**

అమరావతి రాజధాని నగరంలో 'ఇు3 రోడ్డు'గా పిలిచే ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు ఎంతో కీలకమైన ప్రాజెక్టు. రాజధానిలోని ఛీ1 నుంచి ఛీ17 వరకు ఉన్న అన్ని ప్రధాన రోడ్లను అనుసంధానిస్తూ మొత్తం 21.77 కిలోమీటర్ల పొడవునా ఈ రహదారి విస్తరించి ఉంది. దొండపాడు గ్రామం వద్ద ప్రారంభమయ్యే ఈ రహదారి రాయపూడి, వేంకటపాలెం, పెనుమాక, ఉండవల్లి, తాడేపల్లి మీదుగా సాగుతూ మణిపాల్ హాస్పిటల్స్ వద్ద జాతీయ రహదారి లో కలుస్తుంది. 60 మీటర్ల వెడల్పుతో నిర్మితమవుతున్న ఈ రహదారిని మూడు దశల్లో అభివృద్ధి చేశారు. ఈ రహదారి నిర్మాణం ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంది. ఫేజ్-1, ఫేజ్-2లలో ఇరువైపులా 11 మీటర్ల క్యారేజ్‌వేలతో 9 లైన్ల రహదారిని సిద్ధం చేశారు. మధ్యలో ప్రత్యేక బిఆర్‌టిఎస్ కారిడార్, ఇరువైపులా 11 మీటర్ల విస్తీర్ణంతో సర్వీసు రోడ్లు ఉంటాయి. దొండపాడు నుంచి ఉండవల్లి ఇస్కాన్ టెంపుల్ కరకట్ట రోడ్డు వరకు ప్రజల రాకపోకల కోసం బీఆర్‌టిఎస్ మార్గాన్ని ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ, భూగర్భంలో మంచినీటి సరఫరా పైప్‌లైన్లు, గ్యాస్ నెట్‌వర్క్, విద్యుత్ లైన్లు, సీవరేజ్ వ్యవస్థ, ఐసిటి కేబుళ్లను అమర్చారు. ప్రత్యేక సైకిల్ ట్రాక్‌లు, కాలినడక బాటలు, గ్రీనరీ బెల్ట్‌లను సైతం ఏర్పాటు చేశారు.ల రాజధాని నగరానికి విజయవాడ వైపు నుంచి తక్షణ అనుసంధానం కల్పించడంలో భాగంగా ఫేజ్-3లో భారీ నిర్మితులను చేపడుతున్నారు. ఓల్డ్ విజయవాడ -మంగళగిరి హైవేకి అనుసంధానిస్తూ 280 మీటర్ల పొడవైన మేజర్ స్టీల్ బ్రిడ్జి, 360 మీటర్ల 4-లైన్ రోడ్డు, బకింగ్‌హామ్ కెనాల్‌పై 110 మీటర్ల స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. ఈ ఫేజ్-3 త్వరలోనే 6-లైన్ల ఎలివేటెడ్ కారిడార్‌గా మారి నేరుగా జాతీయ రహదారి-16 కి అనుసంధానమవుతుంది. మొత్తం 320.54 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటివరకు 278.93 ఎకరాలను సేకరించి పనులను పూర్తి చేశారు. ఈ ముఖ్యమైన రహదారి, ప్రజాప్రతినిధుల భవనాలు ప్రారంభం కానుండటంతో రాజధాని అమరావతికి మరింత కొత్త శోభ చేకూరనుంది.




# ప్రతిభ కనపరిస్తే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్త

**కమాండర్ రితిన్ మోహన్ అగర్వాల్**

పాయకరావుపేట (జయ జయహే)

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీబీఎస్‌ఈ సౌత్ జోన్ -1 హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎన్.సి.సి. గ్రూప్ కమాండర్ నితిన్ మోహన్ అగర్వాల్ హాజరయ్యారు. .ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ఉత్సవంలో ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులలో ఉన్నత నైపుణ్యాలు వెలికి తీసేందుకు, మంచి క్రమశిక్షణ అలవరచు కోవడానికి చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందటమేకాక చక్కని దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, మీరు ఎంచుకున్న రంగం ఏదైనా కష్టపడి పని చేయాలని అన్నారు. నేటి యువతే మన దేశానికి భవిష్యత్తని, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు క్రీడలను ప్రోత్సహించడమేకాక మంచి క్రీడాకారులను తయారు చేయడం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు.క్రీడల్లో రాణించడం ద్వారా ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యాన్ని పొందవచ్చని, దాని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని విద్యార్థులకు హితవు పలికారు. ఈ పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు తన అభినందనలు తెలియజేసారు.గౌరవ అతిధిగా విచ్చేసిన అనుపమ అగర్వాల్ మాట్లాడుతూ ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందిచడం ఎంతో ఆనందంగా ఉందని, బాలురతో సమానంగా బాలికలు కూడా రాణించి పతకాలు పొందటం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇక్కడ ఉన్న క్రీడాకారులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ సౌత్ జోన్ -1 హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాలు మరియు తమిళనాడు నుండి 100కి పైగా పాఠశాలల నుండి 2500 మంది క్రీడాకారులు ఎంతో ఉత్సాహం గా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారన్నారని. గెలుపే లక్ష్యంగా ఆడి గెలిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తే మంచి శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ధైర్యం కలుగుతుందన్నారు. గెలుపు ఓటమిలను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం అలవర్చుకోవాలనీ క్రీడాకారులకు హితవు పలికారుఈ కార్యక్రమం లో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత సి.హెచ్.వి.కె.నరసింహారావు,డైరెక్టర్ సిహెచ్.సమీరా, సీబీఎస్‌ఈ పరిశీలకులు స్వామి, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, ప్రిన్సిపల్ రవి, వివిధ ప్రాంతాల నుండి హాజరైన క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వైసీపీ స్కెచ్

మొదటి పేజీ తరువాయి...

కూడా మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఢిల్లీ వీధుల్లో యువతరం పోటెత్తితే, వైసీపీ ధర్నాలు, ఆందోళనల్లో ఎక్కడా యువతరం కనిపించకపోవడాన్ని ప్రత్యర్థులు ఎద్దేవా చేస్తున్నారు. కనీసం డీఎస్సీ రాసిన అభ్యర్థులైనా రోడ్లపైకి రావడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని వివరణలు ఇస్తున్నా, ఎన్ని విమర్శలు వస్తున్నా వైసీపీనేతలు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటి వరకు వీధి పోరాటాలు చేస్తూ వచ్చిన వైసీపీ ఇప్పుడు ఈ ఆరోపణలను దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఢిల్లీలో జెన్‌జీలు పార్లమెంట్ భవన ముట్టడికి, జార్ఖండ్‌లో విద్యార్థులు అసెంబ్లీ మార్చ్‌కు పిలుపునిచ్చారు. ఇప్పుడు అదే మాదిరిగా వైసీపీ నేతలు కూడా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషకులు చెబుతున్నారు. అలా పిలుపునిచ్చి డీఎస్సీలో అక్రమాలు జరిగాయనే ప్రచారాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఫలితంగా యువతరం రోడ్లుపైకి వచ్చేలా చేయాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. ఆగస్టు 17 నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. అదే రోజు వైసీపీ కూడా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చే ఛాన్స్ లేకపోలేదు. ఎలాగూ శాసనసభకు వైసీపీ ప్రజాప్రతినిధులు రావడం లేదు. కేవలం మండలి సమావేశాలకు మాత్రమే వస్తున్నారు. అక్కడ ఎలాగూ డీఎస్సీపై చర్చకు సభ్యులు పట్టుబట్టనున్నారు. అయితే శాసన సభలో కూడా తాము డిసైడ్ చేసిన ఎజెండా మాత్రమే చర్చకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ అసెంబ్లీ ముట్టడికి వైసీపీ పిలుపునిస్తే ఆ పార్టీకి చెందిన నేతలు, శ్రేణులు యాక్టివ్ అవుతారు. దీంతో పోలీసులు వారిని అరెస్టులు చేయడం, ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకోవడం, కట్టడి చేసే చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఘటనల్లో ఎక్కడైనా అనుకోని విధంగా ఏమైనా జరిగితే తమకు అనుకూలంగా మార్చుకోవచ్చని వైసీపీ స్కెచ్. ఇలాంటి పరిస్థితి వస్తే కచ్చితంగా దీనిపై అసెంబ్లీ అధికార పార్టీ స్పందించక తప్పని పరిస్థితి వస్తుంది. పార్లమెంట్ మార్చ్ చేపట్టే వరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ,జెన్‌జీలు చేపట్టే ఉద్యమాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ జరిగిన కాల్పులు, పోలీసులు ప్రవర్తించిన తీరు కారణంగానే ఆ ఉద్యమానికి అనూహ్యంగా మద్దతు లభించింది. అలాంటి పరిస్థితిని క్రియేట్ చేయగలిగితే కచ్చితంగా నియామకాల్లో ఏదో జరిగిందని ప్రచారం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా జరుగుతుందని వైసీపీ ఆలోచనగా తెలుస్తోంది. ఇలా అన్ని రకాలుగా జెన్‌జీ ఉద్యమాన్ని ఫాలో అవుతున్న వైసీపీ, ఇప్పుడు ఈ విషయంలో కూడా అదే ప్లాన్ వర్కౌట్ చేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు తొలిరోజు ఎక్కువగా అధికార పార్టీ, అక్కడ అజెండాపై మీడియాలో చర్చ జరుగుతుంది. వైసీపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే మాత్రం ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఆ పార్టీ ముట్టడి కార్యక్రమానికి ప్రయార్టీ లభిస్తుంది. ఇది కూడా తమకు కలిసి రావచ్చని వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది. అంతే కాకుండా మండలిలో ఇదే అంశంపై గట్టిగా పట్టుబట్టాలని నేతలు ఇప్పటికే నిర్ణయించినట్టు తెలుస్తోంది. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరిగితే అన్ని రోజుల పాటు డీఎస్సీలో అక్రమాలు జరిగాయనే చర్చ జరిగేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# జార్ఖండ్‌లో విద్యార్థుల భారీ ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

ఈ ఆందోళన తీవ్రతకు నిదర్శనంగా నిలిచింది. పోటీ పరీక్షల్లో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తున్న జార్ఖండ్ యువత ప్రధానంగా రెండు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. జేఎస్ఎస్‌సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామ్‌ను తక్షణమే రద్దు చేయాలని, అలాగే ఇటీవల జరిగిన అన్ని నియామక పరీక్షలపై స్వతంత్ర సీబీఐ విచారణకు ఆదేశించాలని పట్టుబట్టారు. 14వ జేపీఎస్సీ నియామక పరీక్షను రద్దు చేస్తామని ప్రభుత్వం ఆదివారం రోజునే హామీ ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, విద్యార్థులు మాత్రం సంతృప్తి చెందక ఆందోళనను కొనసాగించడానికే మొగ్గుచూపారు. జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద భారీ సంఖ్యలో గుమిగూడిన విద్యార్థులు పోలీసు బారికేడ్లను తోసుకుంటూ అసెంబ్లీ దిశగా దూసుకెళ్లారు. తమను అడ్డుకునేందుకు నిర్మించిన బారికేడ్లను ఉద్దేశించి "ఇదేమైనా పాకిస్థాన్, బంగ్లాదేశ్ లేదా చైనా సరిహద్దా?" అని విద్యార్థి నేతలు పోలీసులను తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు వాటర్ కెనాన్లు ప్రయోగించడమే కాకుండా, వారిని చెదరగొట్టేందుకు ఓ దశలో లాఠీఛార్జ్ చేశారు. ఈ పోలీసు చర్యలతో రాంచీ అసెంబ్లీ పరిసర ప్రాంతాలు యుద్ధ వాతావరణాన్ని తలపించాయి.

# డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి





### మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి: కె. కె రాజు

**విశాఖపట్నం (జయ జయహే)**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ జెన్ జీ వార్ కార్యక్రమంలో భాగంగా, డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అవకతవకలకు నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని సత్యం జంక్షన్ వద్ద 2వ రోజు ముగిసిన రిలే నిరాహార దీక్ష 24, 44, 45, 46వ వార్డు యువత విద్యార్థులు నాయకులు నిర్వహించి చేపట్టిన రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేసిన సాడి పద్మా రెడ్డి, బాణాల తరుణ్, అశోక్ రెడ్డి, బాధ శ్రీను, మహదాస్య గోపి, దుర్గ ప్రసాద్,లకు నిమ్మరసం ఇచ్చి రెండవ రోజు దీక్ష విరమీశప చేసిన కె. కె. రాజు ఈ సందర్భంగా కె. కె రాజు మాట్లాడుతూ..విద్య వైద్య రంగాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత

**నాడు వై.యస్ రాజశేఖర్ రెడ్డి నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి .**

నేడు విద్య, వైద్య రంగానికి తూట్లు పొడిచిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదే ఎన్నికలు ముందు విద్యార్థులకు, యు-వకులకు అండగా ఉంటామని తప్పుడు హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత యువత విద్యార్థులును మోసం చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వంనీదే దగాపడ్డ ప్రతి డీఎస్సీ అభ్యర్థులు తరుపున, ఫీజు రియంబర్స్మెంట్ రాలేని విద్యార్థులు తరఫున మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.డీఎస్సీ నియమకాల్లో జరిగిన అక్రమాలు పై సిబిఐ విచారణ జరిపించాలి..సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయవలసిందేనని అన్నారు ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు,విద్యార్థులు,మేధావులు మరియు మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,నియోజకవర్గపరిశీలకులు ,బాణాల శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీవత్సవ, వార్డ్ ప్రెసిడెంట్ పైడి రమణ,మాజీ కార్పొరేటర్లు సేనాపతి అప్పారావు, పామెటీ బాబ్జి, దల్లి రామకృష్ణారెడ్డి, అల్లుశంకరరావు, కె.అనిల్ కుమార్ రాజు, వావిలాపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ, 24,44,45,46 వార్డుల సీనియర్ నాయకులు మహిళలు, సచివాలయం అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,మహిళలు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంపు

### రూ. 50,000 నుంచి రూ. 75,000 కు పెంచిన ప్రభుత్వం

### న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, ఆగస్టు10 (జయ జయహే )**




రాష్ట్రం లోని ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం ను రూ.50,000 నుంచి రూ.75,000 కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా 34 ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల కోర్టులు పని చేస్తున్నాయని తెలిపారు.2017 సంవత్సరం తర్వాత ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంచలేదన్నారు. ఈ నేపథ్యంలో వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్లు చేసిన విన్నపాన్ని హైకోర్ట్ పరిశీలించి 34 కోర్టుల్లో పనిచేస్తున్న మేజిస్ట్రేట్ ల నెలసరి గౌరవ వేతనాన్ని పెంచేందుకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన సియం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ల నెలసరి గౌరవ వేతనాన్ని రూ. 50,000 ల నుండి 75,000 లకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి తోడు ప్రస్తుతం ఉన్న రవాణా భత్యం (కన్వేయన్స్ అలవెన్సు) రూ. 10,000ను కొనసాగించుటకు కూడా ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ మేరకు గౌరవ వేతనం పెంపు, రవాణా భత్యం తో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కాగా ఇటీవల సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం నెలకు రూ.30,000 నుండి రూ.45,000 కు పెంచిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. గౌరవ వేతనం పెంపు పట్ల ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్లు హర్షం వ్యక్తం చేశారు.




## పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం పోస్టర్ల ఆవిష్కరణ

### సెప్టెంబర్ 1న చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేతలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 10,జయ జయహే.**

స్థానిక జల వనరుల కార్యాలయము లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని సెప్టెంబర్ 1 న జరగబోయే చలో విజయవాడ కార్యక్రమ పోస్టర్ను సోమవారం ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్జిల్లా అధ్యక్షులు పి.వి.సుబ్బారెడ్డి, జిల్లా సెక్రెటరీ యువ కిషోర్, శ్రీకాళహస్తి ప్రెసిడెంట్, ట్రెజరర్ గంగయ్య, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డి కాసిం. చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సి పి ఎస్ ఉద్యోగులతో చర్చించి వారి కి ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చిన ఈ ప్రభుత్వం, ఇప్పటికి 2సం.లు గడుస్తున్న కూడా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. తక్షణమే సిపిఎస్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి సీపీస్ ఉద్యోగులకు పరిష్కారాన్ని చూపించాల్సిందిగా డిమాండ్ చేశారు. రాబోవు సెప్టెంబరు ఒకటి కార్యక్రమంలో తిరుపతి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు .కార్యక్రమం లో జిల్లా ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి జిల్లా మహిళాన ప్రెసిడెంట్ మంజుల కార్యదర్శి ఎస్ విజయమ్మ వైస్ ప్రెసిడెంట్ కాసిం జిల్లా గౌరవ అధ్యక్షులుభాష తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పశువులు పాక దగ్ధం

**మాడుగుల,ఆగస్టు10,జయ జయ హే**

మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం శివారు లక్ష్మీపురం కల్లాలు వద్ద సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పశువుల పాక దగ్ధం అయింది.గ్రామానికి చెందిన కే తాతయ్యలు కి చెందింన ఈ పాక పై విద్యుత్ రవ్వలు రాలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.దీంతో సమాచారం అందుకున్న మాడుగుల అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు.మొత్తం 50,వేలు నష్టం సంభవించినట్టు తెలిపారు.ఫైర్ సిబ్బంది వి రాజేశ్వర రావు ఎల్ వెంకట్రావు,పి ఎస్ ఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.






## పుష్కరిని అభివృద్ధి యాభై వేలు విరాళం

**చోడవరం ఆగస్టు 10, జయ జయ హే**


చోడవరంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న ఆలయ పుష్కరిణి అభివృద్ధిలో భాగంగా చోడవరం చెందిన జంపా సూరిబాబు సుజాత కుటుంబ సభ్యులు 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 'ఆంధ్రా డీఎస్సీ... పోరాటాల్లో ఒడిస్సా కూలీ...!'

### వైకాపా వినూత్న విన్యాసమంటూ టీడీపీ సెటైర్లు

### ఆరోపించిన టీడీపీ గుంటూరు బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

**గుంటూరు , ఆగస్టు 10, జయ జయహే :**



రాజకీయాల్లో జనాలు రాకపోతే ఏం చేయాలి.. జనాన్ని 'దిగుమతి' చేసుకోవాలి.. మన తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వినోదానికి సరికొత్త అధ్యాయం తోడైంది. డీఎస్సీ మీద వీధిలో వైకాపా జెండాలు పట్టుకుని వెలుతున్నది ఎవరో తెలుసా...ఏపీ కి పొట్టచేత పట్టుకుని వలస వచ్చిన ఒడిస్సా కూలీలని గుంటూరు టీడీపీ అధికార ప్రతినిధి రాచకొండ లక్షమయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. 'డీఎస్సీ' అంటే డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీయా లేక ఏదైనా కొత్త రకం 'సిమెంట్ బస్తా' పేరా అనే విచక్షణతో ఒడిశా వారికి పనిలేదన్నారు. రోజువారీ కూలీ ఇస్తామంటే చాలు. చేతికి ఏ జెండా ఇచ్చినా, ఏ నినాదం ఇచ్చినా ర్యాలీ చేసేందుకు సిద్ధంగా ఉన్న కూలీలు వారని తెలిపారు. ఒకవేళ ఈ ఒడిస్సా కూలీలే డీఎస్సీ రాసి, టీచర్లుగా ఎంపికైపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అంటూ సెటైర్లు వేశారు.

తరగతి గదిలో మాష్టారు వచ్చి, "పిల్లలు...ఆ కథా, ఈ కథా మాకొద్దు. ముందు ఈ రోజటి దిహాడీ (కూలీ) ఎవరిస్తారు?" అని ఒరియా-తెలుగు మిశ్రమ భాషలో పాఠాలు చెప్తుంటే విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ప్రకాశవంతంగా వెలిగిపోదు అంటూ అక్షేపించారు.

ఏది ఏమైనా, నిరుద్యోగుల పోరాటాలను కూడా 'ఔట్‌సోర్సింగ్' ఇచ్చేసిన ఘనత మన వైకాపా నాయకులకే దక్కుతుందని, రేపో మాపో నైజీరియా నుంచి, నేపాల్ నుంచి కూడా జనాలను దిగుమతి చేసుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు.




## డీఎస్సీ అక్రమాలపై కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

**అనకాపల్లి జయ జయహే**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం అనకాపల్లి నియోజక వర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో అనకాపల్లి నియోజకవర్గంలో డీఎస్సీ అక్రమాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ డీఎస్సీ అభ్యర్థులు విద్యార్థులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ చేయాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయం నుండి భారీ ఊరేగింపు గా సుంకరమెట్ట జంక్షన్ మీదుగా అక్కడ నుండి పట్టణ మెయిన్ రోడ్డు గుండా నెహ్రూ చౌక్ జంక్షన్ కు ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు అక్కడ వీరు రోడ్డుపై బైఠాయించడంతో వీరిని పోలీసులు వీరిని అదుపు లోకి తీసుకొని నిరసనలు భగ్నం చేయుటకు పోలీసులు ప్రయత్నించడం జరిగింది పోలీసుల నాయకుల వద్ద నుంచి సంతకాలు తీసుకొని వారిని విడిచిపెట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బీసెట్టి సత్యవతి,బొడ్డేడ శివ, దంతులూరి దిలీప్ కుమార్, గొర్లి సూరిబాబు నియోజకవర్గ పరిశీలకులు మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీపీలు , విద్యార్థి విభాగం యువజన విభాగం మాజీ సర్పంచులు వివిధ అనుబంధ సంస్థ విభాగాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ నిరసనల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## ఘనంగా వైసీపీ ఎంపీ గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు 10, జయ జయహే :**

రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు సోమవారం విశాఖ సీతమ్మధారలోని ఎంపీ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు గొల్ల బాబూరావుని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగడంతో పాటు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, వైసీపీ ప్రచార కమిటీ జోనల్ చైర్మన్ జీవీ రవి రాజు, వి. శివకుమార్ రెడ్డి, దల్లి రామకృష్ణ రెడ్డి, గణేష్ గౌడ్, గంటా కామరాజు, నెలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల బాబూరావు తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవలో గొల్ల బాబూరావు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకాంక్షించారు.



## ఏయూలో ఈ నెల 19, 20 తేదీల్లో మెగా ఫోటో ప్రదర్శన

### పోస్టర్ ఆవిష్కరించిన వీఎంసీ అధినేత డాక్టర్ సుమన్

**విశాఖపట్నం, ఆగస్టు 10, జయ జయహే**

ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవ సందర్భంగా వాల్తేరు ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 19, 20వ తేదీ లలో రెండు రోజులు పాటు ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగం లో మెగా ఫోటో ప్రదర్శన జరుగనుంది. ఈ సందర్భంగా విజయ మెడికల్ సెంటర్ అధినేత డాక్టర్ కే.సుమన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆగస్టు 19, 20 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు రోజులు పాటు ఫోటో ప్రదర్శన ఉంటుందని సొసైటీ కార్యదర్శి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ ఎం. వి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ తేదీ ఫోటో ప్రదర్శన పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జాలాది రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటో జర్నలిస్ట్ హిందూ ఫోటోగ్రాఫర్ కె ఆర్ దీపక్ ని సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పళ్ళ రాజారావు మెమోరియల్ అవార్డు , సీనియర్ ఫోటోగ్రాఫర్ బండి వెంకట రమణారావు మెమోరియల్ అవార్డు ఫోటోగ్రాఫర్ ఎం.ఆర్. సత్యనారాయణ రెడ్డికి అందజేస్తారు , సీనియర్ జర్నలిస్టులు పి.శ్రీరామ్మూర్తి, జీవి. రమణా రెడ్డి, పి నారాయణలను ఆత్మీయ సత్కారం చేస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో అధ్యక్షులు పి. ఎన్. సెత్ సభ్యులు కే.ఎం.కే.రమేష్, డి.వి. రమణ, పల్లా శ్రీనివాస్, కనకరాజు, సన్యాసిరావు, బండి ప్రసాద్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.



# ఇవ్వు... కానీ నిన్ను కోల్పోవద్దు

ఇవ్వు
=====
నీ చేతి దానం వెలుగై ఉండాలి
నీ హృదయపు కరుణ ప్రవాహమై ఉండాలి
కానీ నీ మంచితనాన్ని
ఎవరి స్వార్థానికి బానిసగా మార్చనివ్వకు.

ప్రేమించు
======
వసంతపు పరిమళంలా ప్రేమను పంచు
చంద్రకాంతిలా మమతను కురిపించు
కానీ నీ హృదయాన్ని
గాయాల గూటిగా మార్చనివ్వకు.

నమ్ము
=====
మనిషిని మనిషిగా విశ్వసించు,
బంధాలను బంగారు దారాలుగా భావించు,
కానీ అమాయకత్వపు మబ్బులో
నిజాలను మరచిపోవద్దు.

విను
===
అందరి మాటలను ఓర్పుతో ఆలకించు
అనుభవాల సారాన్ని స్వీకరించు,
కానీ ఆ గోలలో
నీ అంతరాత్మ స్వరాన్ని ముంచివేయొద్దు.

జీవితం అంటే
అందరికీ అన్నీ ఇచ్చేయడం కాదు
నీ విలువను కాపాడుకుంటూ
ఇతరులకు వెలుగవ్వడం.

ప్రేమ అంటే
తన్ను తాను మరచిపోవడం కాదు,
తనను నిలబెట్టుకుంటూ
ఇతరులను హృదయంలో నిలపడం.

నమ్మకం అంటే
కళ్లుమూసి నడవడం కాదు,
కళ్లుతెరిచి మనసుతో నడవడం.

వినడం అంటే
తన స్వరాన్ని కోల్పోవడం కాదు
ప్రపంచాన్ని వింటూనే
తన సత్యాన్ని నిలబెట్టుకోవడం.

అదే జీవన సౌందర్యం
అదే వ్యక్తిత్వ గౌరవం
అదే మనిషితనానికి నిజమైన నిర్వచనం.

**డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల**
**రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్**

**ఇదే మన చరిత్ర ఇదే మన కథ ఇదే మన భాష ఇదే మన పాట మన తెలుగు భాషకు పూలదండను ఉంచి గౌరవించే సందర్భం తెలుగు భాషకు మంగళ నిరాజనాలు ఇచ్చిన గేయంతో ప్రపంచం నలుమూలలా అందరూ ప్రతి నోటా పాడుకునే గేయాన్ని రాసిన మహాకవి మహనీయుడు శంకరంబాడి సుందరాచార్యులు.**

శంకరంబాడి గ్రామంలో లక్ష్మమ్మ గోపాలచార్యులకి జన్మించిన ధరణి తేజం.

భాషకే పూదశీడ కాదు భావానికి పూదండ కట్టిన తెలుగు మహా కవి మన శంకరం బాడి వారు.

ఈయన ఒక కవి మాత్రమే కాదు ఒక మంచి ఉపాధ్యాయుడు.

బాల్యం నుంచి చిన్నపిల్లల మనసులో తెలుగుతనం తెలుగు విలువ తెలుగుజాతి నిండు గౌరవం గురించి చెప్పిన మహోన్నతుడు.

1932లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఏ గీతం కు ప్రథమ బహుమతి ఇవ్వాలి ఇవ్వాలి అని పోటీ పడితే సుందరాచార్యులు రాసిన గీతము కు ప్రథమ స్థానం వచ్చింది.

19 14 ఆగస్టు 10వ తేదీన తిరుపతిలో జన్మించినటువంటి తెలుగు బిడ్డ మన మా తెలుగు తల్లి గేయ రచన కవి శంకరంబాడి సుందరాచారి.

బాల్యంలో తండ్రి కోపగించుకున్నాడు అని ఆలోచన చేసి జంధ్యాన్ని తెంపి ఇంటి నుంచి పారిపోయిన వ్యక్తి. అప్పటినుండి ఎంతో కష్టపడి చదువుకుని పెరిగి పెద్దయి ఎన్నో రకాలైన పనులు చేసి ఆంధ్ర పత్రికలో అచ్చుతప్పులు దిద్ది వ్యక్తిగా పనిచేసిన ఘనుడు. ఒకసారి మద్రాసు వెళ్ళినప్పుడు దేశోద్ధారక కాశీనాథ పంతులుగారు నీకు తెలుగు వచ్చా అని అడిగితే నీకు తెలుగు రాదా అని అడిగితే నివ్వెర పోయిన సందర్భం.

తెలుగు పద్యాలలో తేటగీతి చందస్సును వివరంగా అధ్యయనం చేసినటువంటి వ్యక్తులలో ఈయన ఒకరు. ఈ పద్య చందస్సులో నా పేరు ఏమిటి అని గొప్పగా చెప్పుకుంటూ అందుకనే నాకు ఈ తేటగీతి చందర్సు ఇష్టం అని ఎన్నోసార్లు చెప్పినటువంటి వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన

" మా తెలుగు తల్లికి మల్లెపూదండ ఈ గేయాన్ని కూడా తేటగీతి చందస్సులో రాశారు. " ఎంతో భావ అర్థంతో రాసిన ఈ గీతంలో తెలుగు యొక్క గొప్పతనంతో పాటు నదులు యొక్క సంపదను ఆంధ్ర రాష్ట్రం యొక్క పాడిపంటలు యొక్క వైభవాన్ని కూడా కడు రమ్యంగా వర్ణించినటువంటి వ్యక్తి. తెలుగు బ్రతికున్నంత వరకు ఇటువంటి మనుషులు ఇటువంటి కవులు చిరస్మరణీయులు.

తెలుగు తల్లిని మనం గౌరవించి తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పే సాహిత్యాన్ని మనకు అందించిన శంకరం వాడికి తెలుగు ప్రజలంతా రుణపడి ఉంటాము.

మన తెలుగులో మహాభారత కథలు వీర గాథలు విజయగాథలు ఎన్నో ఉన్నా మన జాతి సంస్కృతము ఉండాలని ఆశతో చివురించిన గేయ రచన ఇది.

కథల రంగాన కృష్ణార్జున విజయకేతనం మన తెలుగు.తెలుగు భాషను గౌరవిస్తూ తెలుగు భాషను బ్రతికించాలని ఆలోచన చేసినప్పుడే ఈ మల్లెపూదండ కు నిజమైన గౌరవం అవుతుంది.

దేశభక్తితో చాటిన గౌరవాన్ని మనందరు తెలుసుకుని ఇటువంటి మహనీయులు అడుగుజాడల్లో నడిచి తెలుగుతనాన్ని కాపాడుకుందాం గౌరవిద్దాం.

తెలుగు అంటే ఒక భాష మాత్రమే కాదు...ప్రజల




గుండెల్లో భావాచరణ విధానాన్ని ఉంచిన ఒక మహా కావ్యం. అన్ని భాషలలో తెలుగు యొక్క తీయదనపు మకరంద మాధుర్యమును అందరూ తెలుసుకోవాలని ఆశిస్తూ..

తెలుగు జాతి నిండు గౌరవాన్ని నిలిపిన గేయ సాహితీకారుడు యొక్క జయంతి సందర్భంగా మనం ఒక్కసారి తెలుగుని గౌరవించుకుంటూ తెలుగు తల్లి యొక్క భావాన్ని అనుసరిస్తూ తెలుగుజాతి యొక్క గొప్పదనాన్ని తెలుసుకొని అడుగులు వేద్దాం జై తెలుగుతల్లి జై తెలుగుతల్లి జై తెలుగు తల్లి...

**ఏ బాల సౌజన్యకుమారి తెలుగు ఆచార్యులు,**
**ఆధ్యాత్మికవేత్త ప్రవచనకర్త నంది అవార్డు గ్రహీత**
**అనకాపల్లి**

# ఖేలో ఇండియా... క్రీడా భారత్‌కు సరికొత్త దిశ

హెచ్. ప్రతాప్

ఒక దేశ గొప్పతనాన్ని కేవలం ఆర్థికాభివృద్ధితోనే కొలవలేం. ఆ దేశ యువత ఆరోగ్యం, క్రీడా ప్రతిభ, ప్రపంచ వేదికలపై సాధించే విజయాలు కూడా ఆ దేశ సామర్థ్యానికి ప్రతిబింబం. ఒకప్పుడు ఒలింపిక్స్‌లో అరుదుగా పతకాలు గెలిచిన భారత్, నేడు ప్రపంచ క్రీడా శక్తిగా అవతరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ దిశగా కేంద్ర మంత్రివర్గం 2026--27 నుంచి 2030--31 వరకు రూ.36,441 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన 'ఖేలో ఇండియా' పథకాన్ని ఆమోదించడం భారత క్రీడా చరిత్రలో కీలక మలుపుగా చెప్పవచ్చు.

2018లో ప్రారంభమైన ఖేలో ఇండియా కార్యక్రమం ఇప్పుడు మరింత విస్తృత రూపాన్ని సంతరించుకుంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం పాఠశాల మైదానం నుంచి ఒలింపిక్ పతకం వరకు ఒక యువ క్రీడాకారుడికి నిరంతర అభివృద్ధి మార్గాన్ని కల్పించడం. ప్రతిభను చిన్న వయస్సులోనే గుర్తించి శాస్త్రీయ శిక్షణ, ఆధునిక సాంకేతిక మద్దతు, పోషకాహారం, క్రీడా వైద్యం, అంతర్జాతీయ ప్రమాణాల కోచింగ్‌ను అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఖేలో ఇండియా నుంచి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (ట్రాూ) వరకు స్పష్టమైన అభివృద్ధి వ్యవస్థను రూపొందించడం ఈ పథకం ప్రత్యేకత.

దేశవ్యాప్తంగా నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఖేలో ఇండియా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రాలు, ఖేలో ఇండియా అకాడమీలు, ఖేలో ఇండియా సెంటర్లు పరస్పర అనుసంధానంతో పనిచేయనున్నాయి. పాఠశాల స్థాయిలో ఖేలో ఇండియా ఫీడర్ స్కూల్స్, ఉత్కృష్ట విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్యతో పాటు క్రీడలను సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి చేయనున్నారు.

ప్రతిభను గుర్తించేందుకు 'ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (ఖ×=ు×)' కార్యక్రమాన్ని బలోపేతం చేశారు. 9 నుంచి 18 సంవత్సరాల పిల్లల ప్రతిభను గుర్తించేందుకు ఇప్పటికే 174 టాలెంట్ అసెస్మెంట్ కేంద్రాల ద్వారా 1.87 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం 2,745 మంది ఖేలో ఇండియా అథ్లెట్లు ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్నారు. వారికి శిక్షణ, ఆధునిక పరికరాలు, వైద్య సేవలు, నెలవారీ భృతి అందిస్తున్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఏటా రూ.5 లక్షల వరకు ఎనిమిదేళ్లపాటు స్కాలర్‌షిప్ అందించడం ఈ పథకానికి మరింత బలం చేకూరుస్తోంది.

ఇప్పటికే 349 క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.3,176 కోట్ల పెట్టుబడులు, 1,067 ఖేలో ఇండియా కేంద్రాలు, 267 గుర్తింపు పొందిన అకాడమీలు ఏర్పాటు చేయడం విశేషం. ఖేలో ఇండియా యువజన, విశ్వవిద్యాలయ, పారా, శీతాకాల, బీచ్, జలక్రీడలు, గిరిజన క్రీడలను నిర్వహించడం ద్వారా దేశవ్యాప్తంగా 63 వేల మందికి పైగా క్రీడాకారులకు పోటీపడే అవకాశం కల్పించింది.

ఈ పథకంలో మహిళా క్రీడాకారులు, పారా అథ్లెట్లు, గిరిజన యువతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం. ఫిట్ ఇండియా ఉద్యమం, మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన, కోచ్‌ల నాణ్యత పెంపు, డిజిటల్ స్పోర్ట్స్ ప్లాట్‌ఫారం, అథ్లెట్ డేటాబేస్, ప్రైవేట్ అకాడమీల భాగస్వామ్యం వంటి అంశాలు భారత క్రీడా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లగలవు.

భారత్ 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో పాటు, 2047 నాటికి ప్రపంచంలోని తొలి ఐదు క్రీడా దేశాల్లో ఒకటిగా నిలవాలని సంకల్పించింది. ఈ లక్ష్య సాధనలో ఖేలో ఇండియా కీలక భూమిక పోషించనుంది. క్రీడల్లో పెట్టుబడి అంటే కేవలం పతకాల కోసం కాదు; ఆరోగ్యవంతమైన యువత, క్రమశిక్షణ, జాతీయ ఐక్యత, అంతర్జాతీయ ప్రతిష్ఠ కోసం పెట్టుబడి పెట్టినట్లే. 'వికసిత్ భారత్--2047' కలను సాకారం చేయాలంటే ప్రతి గ్రామంలో క్రీడా మైదానం, ప్రతి పాఠశాలలో క్రీడా సంస్కృతి, ప్రతి ప్రతిభావంతుడికి సమాన అవకాశం కల్పించాలి. అప్పుడు మాత్రమే భారత్ నిజమైన క్రీడా మహాశక్తి

# గ్రామీణ భారతంలో వైద్యుల కొరత -అందని ఆరోగ్య సేవలు

(హెచ్.ప్రతాప్)

**దేశ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన సమాజం పునాది. అయితే గ్రామీణ భారతంలో నాణ్యమైన వైద్య సేవలు ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. దేశ జనాభాలో దాదాపు 65 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నప్పటికీ, వైద్యులు, నిపుణులైన స్పెషలిస్టులు, ఆధునిక వైద్య సదుపాయాలు ప్రధానంగా పట్టణాలకే పరిమితమయ్యాయి. ఫలితంగా గ్రామీణ ప్రజలు సాధారణ వ్యాధుల నుంచి ప్రాణాంతక సమస్యల వరకు సకాలంలో చికిత్స పొందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కేవలం ఆరోగ్య రంగ సమస్య మాత్రమే కాదు; సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్న జాతీయ సవాలు.**




కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన తాజా వివరాల ప్రకారం దేశంలో నమోదైన అలోపతి వైద్యుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో వారి అందుబాటు ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. దేశవ్యాప్తంగా వైద్యుల నిష్పత్తి సగటున ఒక్కో 811 మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు అంచనా వేస్తున్నప్పటికీ, ఈ నిష్పత్తి గ్రామీణ ప్రాంతాల్లో చాలా వెనుకబడి ఉంది. అసలు సమస్య వైద్యుల కొరత కంటే వారి అసమాన పంపిణీ. అధికశాతం వైద్యులు మెరుగైన వసతులు, ఆదాయం, వృత్తిపరమైన అవకాశాల కారణంగా పట్టణాలనే ఎంచుకుంటుండగా, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీలు సంవత్సరాల తరబడి భర్తీ కావడం లేదు.సమస్య మరింత తీవ్రంగా ఉన్నది కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో. ప్రభుత్వ గణాంకాల ప్రకారం గ్రామీణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో స్పెషలిస్టు వైద్యుల కొరత 68 నుంచి 80 శాతం వరకు ఉంది. ముఖ్యంగా శస్త్రచికిత్స నిపుణులు, వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, ప్రసూతి-స్త్రీరోగ నిపుణుల పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల ప్రసూతి అత్యవసరాలు, ప్రమాదాలు, గుండె సంబంధిత వ్యాధులు, శిశు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు జిల్లా లేదా నగర ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసర సమయాల్లో ఈ ఆలస్యం ప్రాణనష్టానికి కూడా దారితీస్తోంది.ఈ కొరత అత్యధిక ప్రభావం చూపుతున్న రంగం మాతా-శిశు ఆరోగ్యం. గర్భిణులకు సమయానికి వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్, ప్రసూతి నిపుణుల సేవలు అందకపోవడం వల్ల ప్రమాదకర గర్భధారణలు గుర్తించడంలో ఆలస్యం జరుగుతోంది. అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవ సమయంలో సంక్లిష్ట పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పెషలిస్టు సేవలు లభించక తల్లి, శిశువు ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. శిశువుల టీకాలు, పోషకాహార పర్యవేక్షణ, నవజాత శిశు సంరక్షణ కూడా తగిన స్థాయిలో అందకపోవడం గ్రామీణ ఆరోగ్య సూచీలపై ప్రభావం చూపుతోంది.వైద్యుల కొరతను కేవలం కొత్త నియామకాలతోనే అధిగమించడం సాధ్యం కాదు. గ్రామీణ సేవలను ఆకర్షణీయంగా మార్చే విధానాలు అవసరం. కష్టతర ప్రాంత భత్యాలు, మెరుగైన నివాస సదుపాయాలు, భద్రత, పిల్లల విద్య, పదోన్నతుల్లో ప్రాధాన్యం వంటి ప్రోత్సాహకాలు కల్పించాలి. అదే సమయంలో టెలీమెడిసిన్ సేవలను గ్రామీణ ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించడం ద్వారా నగరాల్లోని నిపుణుల సలహాలు గ్రామస్థులకు అందుబాటులోకి తీసుకురావచ్చు. ఇప్పటికే అమలులో ఉన్న డిజిటల్ ఆరోగ్య వేదికలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా, మొబైల్ మెడికల్ క్లినిక్‌లు ప్రతి మారుమూల గ్రామానికి క్రమం తప్పకుండా చేరేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. రక్తపరీక్షలు, గర్భిణుల పరీక్షలు, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలను గ్రామస్థాయిలోనే అందిస్తే జిల్లా ఆసుపత్రులపై భారం తగ్గడంతో పాటు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం పెరుగుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కేవలం భవనాలుగా కాకుండా, అవసరమైన వైద్యులు, నర్సులు, మందులు, ప్రయోగశాలలు, డిజిటల్ సదుపాయాలతో కూడిన సమగ్ర ఆరోగ్య కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. గ్రామీణ భారతానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాదు; అది రాజ్యాంగం కల్పించిన సమాన ఆరోగ్య హక్కును అమలు చేయడం. గ్రామంలో నివసించే వ్యక్తి ప్రాణానికి, నగరంలో నివసించే వ్యక్తి ప్రాణానికి సమాన విలువ ఉన్నప్పుడు, ఆరోగ్య సేవల్లో అసమానతకు తావుండకూడదు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం, వైద్యుల కొరతను తీర్చడం, టెలీమెడిసిన్ మరియు మొబైల్ వైద్య సేవలను విస్తరించడం ద్వారానే "ఆరోగ్యవంతమైన భారత్" లక్ష్యం సాకారమవుతుంది.



# సమస్యలు పరిష్కారానికి జైలు భరో

మాడుగుల ఆగస్టు 10 జయ జయహే

కార్మికులు రైతాంగం సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం జైల్ భరో కార్యక్రమాన్ని మాడుగుల నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో సమస్యలు పరిష్కారానికి నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్మికుల కుటుంబానికి నెలకు కనీసం 31 వేల రూపాయలు వేతనం చెల్లించాలని, అన్ని పంటలపై ఉత్పత్తి ఖర్చులు 50 శాతం అదనంగా చెల్లించాలని, కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని,

కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే లేబర్ కోట్లు రద్దు చేయాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని , తృతీయం నై పంటలను ప్రోత్సహించాలని, ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని రోజుకి 700 రూపాయలు కనీసం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేటర్ కోసం నిర్బంధ భూసేకరణ ఆపాలని 2013 చట్టం అమలు చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా మాడుగుల బస్టాండ్ లో మానవహారం నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించి ఎండి ఒకే అప్పారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులు ఆర్ శంకర్ రావు, ఆర్ దేముడు నాయుడు, ఈ నరసింహమూర్తి, నాగిరెడ్డి సత్యనారాయణ, కే భవాని తదితరులు పాల్గొన్నారు

## బిఎన్ కండ్రిగ మండలం వి.ఎస్.పురం
# దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్**

**బి.ఎన్.కండ్రి, ఆగస్టు 10, జయ జయహే.**




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర ఉత్సాహంగా ప్రారంభమైంది. బి ఎన్ కండ్రిగ మండలం బి ఎన్ కండ్రిగ వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు బజారు వద్ద నుండి కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వి.ఎస్ పురం దళితులు సమస్య మండల హెడ్ క్వార్టర్ ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో లక్ష్మీనారాయణ కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొని, పాదయాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని విమర్శించారు. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. బి ఎన్ కండ్రిగ మండలంలో విఎస్ పురం గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ దళితుల భూముల్ని అగ్రవర్ణాలు ఆక్రమించుకొని ఉ న్నారని 20 సంవత్సరాలుగా వారు సాగు చేసేటువంటి భూమిలో దళితులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు, దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఏ చిన్నిరాజు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి బి ఎన్ కండ్రిగ సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య యూత్ ఫెడరేషన్ జిల్లా నాయకులు నాగార్జున్ మురళి సత్యవేడు నియోజకవర్గ సిపిఐ నాయకులు ధనుంజయలిశెట్టి ధనుంజయ నాయుడు వెంకట కృష్ణయ్య చొక్కా లింగం మాజీ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చినాయుడు కండ్రిగ ఏకలవ్య పాఠశాలలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 10,జయ జయహే.**

కనమనంబెడు గ్రామ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో సోమవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బి.ఎన్.కండ్రిగ ఎస్ఐ హరి ప్రసాద్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఉమ్మడిగా ఈ సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా సాగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో దాదాపు 200 మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ తాము నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఇకనుంచి స్వర్ణ పంచాయతీలు

**సచివాలయాల పేరు మార్పు**

**మాడుగుల ఆగస్టు 10 జయ జయహే**

ఇప్పటివరకు గ్రామ వార్డు సచివాలయలుగా చలామనవుతున్న గ్రామాలు ఇకనుంచి స్వర్ణ గ్రామాలుగా అవతరించాయి. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయాలను నూతనంగా ఏర్పాటు చేశారు. అయితే కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వీటి పేర్లను మార్పు చేశారు దీంతో ఇకనుంచి స్వర్ణ పంచాయతీలుగా మార్పు కానున్నాయి. ప్రతి పంచాయతీ ముందు స్వర్ణ పేరు పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు స్వర్ణ మాడుగుల,స్వర్ణ వీరనారాయణశీ, స్వర్ణ కోడూరు వంటి పేర్లతో పిలుస్తారు.ఇందుకు సంబంధించిన బోర్డులు కూడా మండల కేంద్రానికి సోమవారం సాయంత్రం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎండిఓకే అప్పారావు మాట్లాడుతూ ఇక్కడ నుంచి సచివాలయాలను స్వర్ణ గ్రామాలుగా పిలుస్తారు మాడుగుల మండలంలో మొత్తం 23 సచివాలయాల పేరు మార్చుతూ బోర్డులు చేరుకున్నాయి. వాటిని ఆయా బంగారు గ్రామాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇకనుంచి ఊరు పేరు ముందు స్వర్ణ నామకరణం చేసి పిలవాలన్నారు.



## నేటి నుండి తి.తి.దే ధార్మిక కార్యక్రమాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,**

**దేవనకొండ (జయ జయహే)**

తిరుమల తిరుపతి దేవస్థానములు (తితిదే) హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం తెర్నేకల్లు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్న మాధవస్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఆగస్టు 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీ నిత్యతృప్తదాసు స్వామిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే ప్రతిరోజు భజనలు, శుక్రవారం గోపూజ మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధార్మిక చైతన్యం, భక్తిభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంచే ఆవిష్కరింపచేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సెన్సెస్ హ్యాండ్ బుక్‌పై శిక్షణ

**మాడుగుల ఆగస్టు 10, జయ జయహే**




జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా సెన్సెస్ హ్యాండ్ బుక్ పై సోమవారం మాడుగుల్లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని తహసిల్దార్ కే రమాదేవి ప్రారంభించి శిక్షణ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 17 వరకు ఎన్యూమరేటర్లు అందరూ వారి కేటాయించిన గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై సర్వే చేపట్టాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కోర్సు డైరెక్టర్ ఏ ఎస్ ఓ చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామాల్లో ఉ ండవలసిన కనీసం సదుపాయాలైన విద్య వైద్యం త్రాగునీరు విద్యుత్తు పార్శుద్ధ్యం తో పాటు గ్రామీణ కి అవసరమయ్యే రుణపరపతి కార్యక్రమాలు అందుకు అవసరమయ్యే బ్యాంకింగ్ విధానాలు వంటివి అందుబాటులో ఉన్నాయా లేవా ఒకవేళ అందుబాటులో లేకపోతే ఎక్కడ ఏర్పాటు చేయాలి ఎంతమందికి లబ్ధి చేకూర్తుంది వంటి విషయాలపై సర్వే నిర్వహించి సంబంధిత అధికారులతో చర్చించి నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి
# సారె చీర సమర్పణ

**కావిళ్లతో కదిలిన భక్తజనం.. "జై ముత్యాలమ్మ తల్లి" నినాదాలతో మార్మోగిన ధవళేశ్వరం**

**రాజమహేంద్రవరం : జయ జయహే :**



ఆగస్టు 10: యడ్ల మహేష్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం గ్రామ ప్రజల ఇలవేల్పు, కొంగుబంగారంగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లికి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో చీర, సారె, స్వీట్ బాక్సులను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కావిళ్లతో సారెను మోసుకుంటూ, ముత్యాలమ్మ తల్లి నామస్మరణ చేస్తూ ఘనంగా ఊరేగింపుగా బయలుదేరారు. పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు మెయిన్ రోడ్ పాత వీధి మీదుగా కొనసాగుతూ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుంది.ఊరేగింపు మార్గమంతా "జై ముత్యాలమ్మ తల్లి" అంటూ భక్తుల నినాదాలతో మార్మోగింది. మహిళలు, యు-వత, వృద్ధులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిపై తమకున్న అపారమైన భక్తిని చాటుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో చీర, సారె, స్వీట్ బాక్సులను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో భక్తులంతా ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు ప్రసాదించాలని ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ధవళేశ్వరం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న గ్రామ సంప్రదాయాలకు ప్రతిబింబంగా సాగిన ఈ సారె సమర్పణ కార్యక్రమం భక్తి, ఐక్యత, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచింది. ముత్యాలమ్మ తల్లి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని భక్తులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి కుమార్, డాక్టర్ లక్ష్మణ్ రావు, గ్రామ పెద్దలు, రథం వీధి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెంట్ల సంక్షేమమే ఎల్ఐసీ బలోపేతానికి పునాది

**యాఫి యూనియన్ 17వ సర్వసభ్య సమావేశం**

**జయ జయహే - నర్సీపట్నం ప్రత్యేక ప్రతినిధి**

నర్సీపట్నంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం లియాఫి యూనియన్ 17వ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి లియాఫి ఆల్ ఇండియా లీగల్ ఎఫైర్స్ చైర్మన్ ఎన్. గజపతిరావు, విశాఖపట్నం డివిజనల్ ప్రెసిడెంట్ బి. తిరుమలరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఎల్ఐసీ ఏజెంట్లు తమ సమస్యలను యూనియన్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ పెంచాలని, ఏజెంట్ల కుటుంబాలకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెంట్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంస్థ మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

ఎన్. గజపతిరావు మాట్లాడుతూ.. ఎల్ఐసీ అభివృద్ధిలో ఏజెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు బీమా ప్రాధాన్యతను వివరించి సంస్థకు, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని అన్నారు. ఏజెంట్ల సంక్షేమాన్ని విస్మరించకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. 2026--2028 నూతన పాలకవర్గం ఎన్నిక. నర్సీపట్నం ఎల్ఐసీ బ్రాంచ్‌లో సుమారు 250 మంది సభ్యుల సమక్షంలో 2026--2028 సంవత్సరాలకు నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా: వంకల చిన్నయ్య కార్యదర్శిగా: శీరం శ్రీనివాసరావు

**కోశాధికారిగా: ఎం. వెంకటేశ్వరరావు**

ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఏజెంట్ల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు యూనియన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎల్ఐసీ ఏజెంట్లు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహో

# మోర్చాలా అధ్యక్షుల నియామకానికి అతిథిగా చొక్కాకుల

## ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**పెందుర్తి (జయ జయహే)**

సబ్బవరం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు గొంప నర్సింగరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ మోర్చాల అధ్యక్షుల నియామకానికి ముఖ్య అతిథిగా పెందుర్తి నియోజకవర్గం బి ఎల్ ఎ -1 చొక్కాకుల వెంకటరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు సరగడం శంకరరావు, అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద, ఎస్సి మోర్చ అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్, పెందుర్తి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు పాల్గొని నియామక పత్రములను అందించారు. ఉపాధ్యక్షులు: రాజాన నాయుడు, బుద్ధ నరసింహమూర్తి, గొర్లె దేముడు బాబు, గండిపల్లి ఈశ్వరరావు, కొటాన మాలతి, రాపేటి రామకృష్ణ, కార్యదర్శులుగా కర్రి రాంప్రసాద్, ఎల్ వెంకటలక్ష్మి, గనిరెడ్డి మోహన్రావు, సరగడం శంకరరావు, తలారి వరప్రసాద్, కొల్లి ప్రకాష్. కోశాధికారిగా కామిరెడ్డి దేముడు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బోకం కనకరాజు, మండల యువమోర్చా అధ్యక్షుడిగా బర్ల దేముడు బాబు (బాబి) నియమితులైనారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పార్టీని ప్రాణంగా బావించే నాయకుడు పి వి ఎన్ మాధవ్ జన్మదిన దినాన్ని పురస్కరించుకొని సబ్బవరం బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు గొంప నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొక్కాకుల వెంకటరావు పాల్గొని నాయకులు, కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మండల చక్రవర్తి, పి.అప్పారావు, మొండి ప్రభుకుమార్, భూపతి అప్పారావు, గొంప అప్పల నాయుడు, చొక్కాకుల ప్రసాద్, ఆదిరెడ్డి శ్రీకాంత్, కొల్లి శ్రీను, రొంగలి మురళి, మేడపురెడ్డి అక్కునాయుడు, మేడపురెడ్డి గిరీష్ కుమార్, పొన్నాడ సోమేష్, పొన్నాడ ఆదిత్య, జక్కాన నాయుడు, సబ్బవరం వీర్రాజు, గొంప వంశీ, తమటపు నాగేంద్ర, చొక్కాకుల లోకేష్ తదితరు పాల్గొన్నారు.



# సిఐటియు రైతు సంఘాల నాయకులు అరెస్ట్

**అనకాపల్లి జయ జయహే**




రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా అనకాపల్లిలో జైల్ భరో కార్యక్రమం సిఐటియు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయతర సంఘాల కౌలు రైతులు మహిళా సంఘ నాయకులు వీరంతా పట్టణ మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ నిరసన తెలియజేస్తూ ఉండడంతో అనకాపల్లి పట్టణ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు సీఐటీయూ కార్యాల నుండి నెహ్రూ చౌక్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు అనంతరం అక్కడ ప్రదర్శన చేస్తున్న సిఐటియు కార్యకర్తలు వాటి అనుబంధ సంస్థలు నెహ్రూ జంక్షన్ లో ట్రాఫిక్ నిలిపివేసి తమ నిరసనను తెలియజేస్తూ ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది దీంతో పోలీసులు వారిపై నూకమ్మడి దాడి చేసి వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ వ్యాన్ లోకి ఎక్కించి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ నిరసన ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే లోకనాథ మాట్లాడుతూ ఆనాడు బ్రిటి సామ్రాజ్యవాద్యానికి వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం నేడు ఆ బ్రిటిష్ కంటే దుర్మార్గమైన విధానాలతో కేంద్ర బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకున్న తింటున్నదని రైతులకు గిట్టుబాటు ధర లేకుండా కార్మికులకు కనీస వేతనాలు లేకుండా కార్పొరేట్ విధానాలకు ఎర్ర తివాచీ పరిచి ప్రజలను జలగల పీడించుకు తింటున్నారని మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో సరిహద్దులో సాగిన ఉద్యమంతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మోడీ ప్రభుత్వం వాటిని దొడ్డిదాన్ని అమలు చేస్తూ వ్యవసాయ రంగంలో కార్పొరేట్ సక్తులకు అవకాశం కల్పిస్తుందని రైతులకు పంటలకు సోమనాథ్ కమిషన్ సిఫార్సులు అనుగుణంగా గిట్టుబాటు ధరను కల్పించకుండా రైతులను ఆత్మహత్యలకు పురు గొలుపుతున్నదని వారన్నారు దేశంలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అని తెచ్చి కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని ఈ ప్రభుత్వాలు తాకట్టు పెట్టిందని వారు పేర్కొన్నారు పని గంటలు పెంపు కనీస వేతనాలు అమలు కాకుండా ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని ఈ విధానాలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వంట పడుతుందని రాష్ట్రంలో రైతులను కార్మికులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నదని కౌలు రైతుల రుణాలు ఇవ్వకుండా కుదేలు చేశారని వారు పేర్కొన్నారు ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వ నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నదని బాదామి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని 700 రూపాయలు ఇచ్చాలా రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించాలని వారు డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లాలో బలవంత భూ సేకరణ పెద్ద ఎత్తున చేస్తూ పేదల భూములను లాక్కుంటున్నారని వర ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాల బలవంతపు సెకండ్ నిలుపుదల చేయాలని లేదంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు రెడ్డి పల్లి అప్పలరాజు గంట శ్రీరాము వైఎస్ భద్రం రైతు కూలీ సంఘం నాయకులు కోన మోహన్ కోర్బిల్లి శంకర్రావు గనిశెట్టి సత్యనారాయణ ఆర్ రాము జి దేవుడు నాయుడు బ్రహ్మాజీ కే సోమినాయుడు దాకారపు శ్రీను మహిళా సంఘం నాయకురాలు డిడి వరలక్ష్మి కే సుభాషిని సిహెచ్ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు







**అరకులోయ: ఆగష్టు10, జయ జయహే,**

అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివాసీ దినోత్సవ పాల్గొని . జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంప్రదాయ డప్పు వాయిద్యాలు వాయిస్తూ, తోటి గిరిజనులతో కలిసి సంప్రదాయ ఆదివాసీ నృత్యంలో పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ వంటకాలను స్వయంగా రుచి చూస్తూ, గిరిజనులతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ, ఆదివాసీల సంప్రదాయం, సంస్కృతి, గౌరవం, హక్కులు, ఆకాంక్షలను చాటుకునే ప్రత్యేక సందర్భమే ప్రపంచ ఆదివాసీ దినోత్సవమని అన్నారు.ఆదివాసీలు నేడు విద్య, ఉద్యోగాలు, వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్నారని, గిరిజనుల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చారిత్రాత్మకంగా అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గిరిజన ప్రాంతాల్లో వెలుగులు నింపేందుకు రూ. 2కే కిలో బియ్యం, ఇళ్ల నిర్మాణం, ఐటీడీఏల ద్వారా పాఠశాలల ఏర్పాటు వంటి పలు కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.

**ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి రూ.1,000 కోట్లతో అడవితల్లి బాట**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రూ. 1,000 కోట్లతో అడవితల్లి బాట కార్యక్రమాన్ని చేపట్టి ఆదివాసీ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని మంత్రి తెలిపారు. మారుమూల ప్రాంతాలకు రహదారి, వైద్య సదుపాయాలను మరింత చేరువ చేయడమే లక్ష్యమన్నారు.

**గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన 16,500 డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో సుమారు 2,000 ఉద్యోగాలు గిరిజనులకు లభించాయని మంత్రి తెలిపారు.

**బలోపేతమైన ఐటీడీఏల ద్వారా గిరిజన సంక్షేమం**

గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏల ద్వారా అమలయ్యే పలు సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఐటీడీఏలను బలోపేతం చేసి గిరిజనులకు సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అందిస్తోందని మంత్రి తెలిపారు

గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి, సమగ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీ నిశాంతి, జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజ, ఐటీడీఏ పిఓ ఆదిత్య వర్మ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కిడ్మి ఈశ్వరి, అరకు ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర, జానపద అకాడమీ చైర్మన్ వంపురి గంగులయ్య, జిసిసి డైరెక్టర్ నాగరాజు, ట్రైగర్ చైర్మన్ కృష్ణారావు, అరకు టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి తేజవతి, ప్రజా ప్రతినిధులు అధికారులు గిరిజన పెద్దలు యువతి విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు రోగులను

# ఆదుకున్న రక్తదాతలు

**విజయనగరం, ఆగస్టు 10: (జయ జయహే)**


అత్యవసర సమయంలో రక్తం అవసరమైన ఇద్దరు రోగులకు స్పందించి రక్తదానం చేసిన రక్తదాతలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంది వెంకటరమణ, సెక్రటరీ కే సత్యం మరియు సాధన యువజన సంఘం వారు అభినందించారు. నిత్య రక్తదాతలు బోలె చంద్రశేఖర్(18వసారి), కిల్లంపల్లి శరత్ కుమార్ (5వసారి) తమ గ్రామానికి చెందిన రక్తదాతలను సమీకరించి అత్యవసర సమయంలో రక్తదానం చేయించారు.ఆపదలో ఆదుకున్న రక్త దాతలకు, స్పందించిన సాధన యువజన సంఘం అధ్యక్షులు పోలుబోతు దుర్గాప్రసాద్ కు రోగుల బంధువులు,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంది వెంకటరమణ, జిల్లా సెక్రటరీ కె.సత్యం, అభినందనలు తెలిపారు.

## ప్రతిపక్ష

# గొంతు నొక్కడం దారుణం

**హౌస్ అరెస్ట్‌పై మార్గాని భరత్ రామ్ ఆగ్రహం**

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 10:**



ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కేందుకు పోలీసులను అడ్డుపెట్టుకోవడం దారుణమని వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ మండిపడ్డారు. సోమవారం గోకవరం బస్టాండ్‌లోని ఆనం కళా కేంద్రం నుంచి పేపర్ మిల్ వద్ద వైఎస్సార్ విగ్రహం వరకు చేపట్టనున్న బైక్ ర్యాలీకి వెళ్లకుండా పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆయన నివాసం వద్ద ధర్నా నిర్వహించారు. వైసిపి శ్రేణులు పెద్దఎత్తున భరత్ రామ్ నివాసానికి చేరుకుని పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ విచారణ, ఫీజు రీయింబర్స్‌మెంట్, యువతకు రూ.3 వేల నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకే ఆందోళన చేపట్టామని భరత్ రామ్ తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.డీఎస్సీ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని, సిబిఐ విచారణ జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. అలాగే మెడికో ప్రియాంక కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బంగారంపేట సచివాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్**

**కొయ్యురు : (జయ జయహే ) న్యూస్ ఆగష్టు 11,**

కొయ్యూరు మండలంలోని బంగారంపేట సచివాలయంలో ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల నుండి మొత్తం 18 అర్జీలు స్వీకరించారు.వాటిలో రెవెన్యూ శాఖ - 4,వ్యవసాయ శాఖ - 5,పంచాయతీ రాజ్ శాఖ - 6,జాతీయ రహదారి - 1,విద్యుత్ శాఖ - 1, వైద్య ఆరోగ్య శాఖ - 1, వచ్చాయన్నారు. ప్రజలు రేషన్, పెన్షన్లు, రోడ్లు, తాగునీరు, వ్యవసాయ సమస్యల గురించి అర్జీలు ఇచ్చారు. అన్ని అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తణుకులో మళ్ళీ కారుమూరి పోటీ చేస్తారు

## వదంతులు నమ్మొద్దొన్న ఎంబీసీ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న





**తణుకు, ఆగస్టు 10, జయ జయహే**

డీఎస్సీ బాధితుల పక్షాన గత మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు చేసిన అనంతరం సోమవారం తణుకులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు, పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఉమాబాల, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, తణుకు పరిశీలకులు కొట్టు నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహణలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగాయని, దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి సోషల్ మీడియాలో తణుకు నియోజకవర్గ గురించి వస్తున్న ప్రసారాలు నమ్మవద్దని. ఈ నియోజకవర్గ నుంచి మాజీ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరావు పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలుస్తారన్నారు. నాగేశ్వరావు బలహీన వర్గానికి సంబంధించిన వ్యక్తి కాబట్టే ఆయన మీద దుష్ప్రచారం చేస్తున్నారని. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రసారాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వీరన్న విమర్శించారు. విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజురీ ఎంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, బాధితులకు, విద్యార్థులకు తక్షణమే అందించాలని పెండ్ర వీరన్న డిమాండ్ చేశారు. లేకుంటే బాధితుల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వండ్లూరి సీతారామయ్య , బుద్ధరపు భరణి ప్రసాద్, సాయిబాబా రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పంపన అంజిబాబు, పైబోయిన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



### యలమంచిలిలో 2000 మందితో

# భారీ నిరసన ర్యాలీ

**అచ్యుతాపురం, ఆగస్టు 10, జయ జయహే:**

మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ, నిరుద్యోగ డిఎస్సీ అభ్యర్థులను మోసం చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మునగపాక నుండి ఎలమంచిలికి వైసీపీ యువజన విభాగం నిరుద్యోగ డిఎస్సీ అభ్యర్థులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, వైస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బోదేపు గోవింద్, వైఎస్ఆర్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ బొర్రపు ఎర్రయ దొర, జడ్పిటీసి నంధ్యారాము, ఎలమంచిలి మండల అధ్యక్షులు కొల్లి త్రినాథ్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు, నిరుద్యోగ యువత, సోపుల్మీడియా సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు అని యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు.




### గర్భిణీలకు జన చైతన్య సమితి

# పోషకాహారం పంపిణీ

**డాక్టర్ గోసుల సరస్వతి**

**అమరావతి,ఆగస్టు 10 (జయ జయహే)**

ప్రతి నెల గర్భిణీలకు జన చైతన్య సమితి నిర్వాహకులు భోజనంతోపాటు,పండ్లు పోషకాహారం పంపిణీ చేయటం అభినందనీయమని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోసుల సరస్వతి అన్నారు.జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత యోజన పథకం ద్వారా స్కానింగ్ పలు వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భిణీలకు పెదకూరపాడు మండలంలోని బుచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన చంద్ర పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యుల సహకారంతో సోమవారం భోజనంతోపాటు పోషకాహారాన్ని పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ల సూచనలను పాటించి ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలని అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని, మానసిక ప్రశాంతతో పాటు శారీరకంగా ఉల్లాసంగా ఉండాలని జనచైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాకత్ ఆలీ అన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్సి స్టాఫ్ నర్స్ పూదోట లిల్లీ రోజారాణి,జన చైతన్య సమితి కోఆర్డినేటర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు భోజనంతోపాటు,రాగి జావా,కోడిగుడ్లు డ్రై ఫ్రూట్ లడ్లు,వేరుశనగ విత్తనాల చిక్కీలు,ఖర్జూర పండ్లు, బత్తాయి కాయలు,అరటి పండ్లను పంపిణీ చేశారు.



# ప్రసన్నకవికి నీరాజనం

**విశాఖపట్నం( జయ జయహే)**

తెలుగుజాతి వైభవగీతి వైతాళికుడు, "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీత రచయిత, ప్రసన్నకవిగా ఖ్యాతిని గడించిన " శ్రీ శంకరంబాడి సుందరాచారి" జయంతి వేడుకలను..మద్దిలపాలెం కూడలి, తెలుగుతల్లి విగ్రహం వద్ద, తెలుగుదండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు, విద్యార్థులు పాల్గొని మహాకవికి నీరాజనాలు సమర్పించారు. మా తెలుగుతల్లికి గేయాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ , తెలుగు భాషాభివృద్ధి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని, దానికై పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. వి. కె.కళాశాల మరియు వండర్ కిడ్స్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని "మాతృభాష మాహక్కు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. మోపిదేవి విజయకుమార్, డా. డి. వి. సూర్యారావు, గంట్ల శ్రీనుబాబు, ప్రొఫెసర్ సూరప్పుడు, డా. కె. వి. యస్. మూర్తి, సిహెచ్ చిన సూర్యనారాయణ, పి. శ్యామ్ సుందర్, రవిమోహన్, యమ్. మోహనరావు, ఎ. వి. రమణారావు, రాజమన్నార్, కె. ఆర్. సత్యనారాయణ, ఎమ్. పరమేశ్వరరావు, సి. వి. యస్. రావు. ఎస్. శ్రీబాబు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా స్థాయి ఆహ్వాన

# కబడ్డీ పోటీలు ప్రారంభం

**మునగపాక, ఆగస్టు 10, జయ జయహే:**

గ్రామీణ యువజన మందిరం వార్షికోత్సవం ఆదివారం రాత్రి మునగపాకలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఆహ్వాన కమిటీ పోటీలను శ్రీధర్మా ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయి కృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువజన మందిరం ద్వారా ఏటా నాటక ప్రదర్శనలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. స్థానిక నందీశ్వర తులసీ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు హాజరయ్యారు. గ్రామీణ యువజన మందిరం అధ్యక్షుడు ఆడారి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, పీఏసీఎస్ చైర్మన్ విల్లూరి నరసింగరావు, ఆడారి గంగ మహేష్, ఆడారి లక్ష్మణరావు, ఆడారి కాశీబాబు, ఆడారి సూర్య చంద్రరావు, మళ్ల రామజగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు వేయలేదని గ్రామస్థుల నిరసన

**బుచ్చినాయుడు కండ్రిగా, ఆగస్టు 10,జయ జయ హే.**

శ్రీకాళహస్తి తడ రహదారి పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. బి ఎన్ కండ్రిగ శ్రీకాళహస్తి మధ్యలో కంకర వేసి అలాగే వదిలి వేయడం తో పదవ మైలు గ్రామస్థులు నిరసనకు దిగారు. రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంపను వేశారు. దీంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్థులకు సర్ది చెప్పి అడ్డు తొలిగించారు. ఆర్ అండ్ బి అధికారులకు పరిస్థితి వివరించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



### మణికంఠేశ్వర స్వామికి

# సహస్ర పట్టాభిషేకం

**పూతలపట్టు,ఆగస్టు 10, జయ జయహే.**

వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ దేవాలయమైన మనకంటేశ్వర స్వామికి సోమవారం సహస్రా పట్టాభిషేకం వేడుకగా నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి నెలకొన్న కారణంగా విస్తారంగా వర్షాల కోసం మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం లో స్వామివారికి సహస్ర ఘట్టాభిషేకం, వరుణయాగము, జపాలు, పారాయణాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, చైర్మన్ మణి నాయుడు , ట్రస్ట్ బోర్డు సభ్యులు అనసూయ, కృష్ణవేణి, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, పరిసర గ్రామస్తులు అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో శ్రీ ముసలి తల్లి పుట్ట బంగారమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ


**మునగపాక, ఆగస్టు 10, జయ జయహే:**



మునగపాకలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ ఆలయ నిర్మాణానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయ కమిటీకి విరాళాలు అందజేస్తున్నారు. పెంటకోట రమణబాబు సుధా దంపతులు 5055 రూపాయలు, సూరిశెట్టి నారాయణరావు సత్యవతి దంపతులు 5016రూపాయలు, పెంటకోట శ్రీను 5016రూపాయలు, వెలగా జగన్నాథరావు 5116 రూపాయలు విరాళాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడారి సత్యనారాయణ, సుంకర అప్పారావు, ఆడారి కోటి బాబు, పెంటకోట రమణబాబు, వేగి కృష్ణ, మారిశెట్టి అప్పలనాయుడు, ఆడారి నాగు, వెలగ శివ, వేగి మాణిక్యాల నాయుడు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేణిగుంట రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబంలో నలుగురికి తీవ్ర గాయాలు

**రేణిగుంట,ఆగస్టు 10.జయ జయహే**



.రేణిగుంట మండలం రేణిగుంట - శ్రీకాళహస్తి మెయిన్ రోడ్డులోని రమణ విలాస్ సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మధురా నగర్ సంతా గేటు దగ్గర ఉంటున్న కె. మనోహర్ (50) తన బైక్పై భార్య వాణి (48), మనుమరాలు సహస్ర (6), మనుమడు మన్విత్ (5) లతో కలిసి శ్రీకాళహస్తి వైపు వెళ్తుండగా, శ్రీకాళహస్తి వైపు నుండి కోడూరు వైపు అతివేగంగా కారు నడుపుకుంటూ వచ్చిన డ్రైవర్ పి. అక్షయ్ కుమార్, సర్కిల్ వద్ద మలుపు తిప్పుతూ కంట్రోల్ తప్పి బైక్ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కిందపడిపోయిన నలుగురిలో మనోహర్ రెండు చేతులకు, తలకు తీవ్ర గాయాలు కాగా, ఆయన భార్య వాణి నడుము, వెన్ను భాగాన గాయాలయ్యాయి, అలాగే చిన్నారి మన్విత్ తలకు కూడా బలమైన గాయమైంది. ,గాయపడిన వారిని ఆటోలో అమర హాస్పిటల్కు తరలించారు. బాధితుడు జలపతి మునిశంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో రేణిగుంట అర్బన్ పోలీసులు కారు డ్రైవర్ పి. అక్షయ్ కుమార్ పై కేసు నమోదు ( ఎఫ్ ఐ ఆర్ నెంబర్. 150/2026) చేసి, హెడ్ కానిస్టేబుల్ ఎస్. హరిహరన్ దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వం విజయ ప్రగతిపై ప్రచారం

**అనకాపల్లి జయ జయహే**



అనకాపల్లి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపుమేరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం 15వ రోజున 84వ డివిజన్ లో కుప్పిలి జగన్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ శ్వరరావు పాల్గొని ఇంటింటి ప్రచారం చేస్తూ అక్కడ మహిళలతో కుటుంబ ప్రభుత్వం రెండేళ్లలో ప్రగతిని వారికి వివరిస్తూ విశాఖ ఎకనామిక్ డివిజన్ అభివృద్ధికి ప్రణాళికలో భాగంగా నెరవేరిన దశాబ్దాల కల విశాఖ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ విభజన హామీలో విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించి పనులు చేపట్టారని కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కి 14 వేల కోట్ల సాయం చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు గత వైసిపి ప్రభుత్వం చేసిన కుట్రలను తిప్పి కొట్టి స్టీల్ ప్లాంట్ ని పునరుద్ధరించిన కూటమి ప్రభుత్వం అని అనకాపల్లి జిల్లాలో ఆర్సీలర్ మిటల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఎన్ టి పి సి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ రెన్యూ పవర్ ఈనెల 1వ తేదీన భోగాపురం అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించామని వారు పేర్కొన్నారు అలాగే శ్రీ భోగ భోగ లింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ రిలయన్స్ డేటా సెంటర్ కాగ్నిజెంట్ టిసిఎస్ డెలాయి సంస్థలు పారిశ్రామిక వేత్తలు పెడుతున్నారని అనకాపల్లి జిల్లాలో పోలవరం ఎడమ కాలువ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల ఆఖరుణ ప్రారంభిస్తారని ఉత్తరాంధ్ర సృజన స్రవంతి పనులు ప్రారంభమవుతాయని ఇవన్నీ పూర్తి అయితే ఉత్తరాంధ్రకు కూటమి ప్రభుత్వంలో ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని ఐదు లక్షల ఉద్యోగాలు సహకారం అవుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

### 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం

**జయ జయహే**

తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగియనుంది. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది. అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండు సార్లు గడువు పొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

## రేణుకాస్వామి హత్య కేసులో

# కీలక పరిణామం

### ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్

**జయ జయహే**

కర్ణాటకలో సంచలనం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌లో నటుడు దర్శన్‌కు వ్యతిరేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. హీరో దర్శన్ మొదట రేణుకాస్వామిని దూషించి ఆ తర్వాత కొట్టారని అంతేగాక చెప్పుతో కొట్టాలని పవిత్రగౌడకు దర్శన్ సూచించినట్లు ప్రదోశ్ ఆరోపించారు. అయితే రేణుకా స్వామిని హత్య చేయాలనే ఉద్దేశం తనకు లేదని, అక్కడ ఉన్న కొందరు రేణుకాస్వామిని చంపాలని నిర్ణయించుకున్నారని, దాడిని ఆపేందుకు తాను ప్రయత్నించినా ఎవరూ తన మాట వినలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సంఘటన సమయంలో రేణుకాస్వామికి భోజనం, నీరు ఇచ్చింది తానేనని.. అనంతరం రేణుకాస్వామి మొబైల్ ఫోన్‌ను తీసుకుని పరిశీలించగా మరిన్ని వివరాలు బయటపడ్డాయని ప్రదోశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో ప్రదోశ్‌తో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా అప్రూవర్లుగా మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే వీరి అభ్యర్థనలను కోర్టు అంగీకరించాల్సి ఉంది. కోర్టు అనుమతి లభిస్తే కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రదోశ్ పిటిషన్‌లో చేసిన ఆరోపణలు నిజమని కోర్టు ఇంకా నిర్ధారించలేదు. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం, పిటిషన్‌లోని అంశాలు కేసు దర్యాప్తు, తదుపరి న్యాయ పక్రియలో ఎంతవరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది. తాజా పరిణామాలతో ఈ కేసు మరోసారి తీవ్ర చర్చకు దారితీయగా దర్శన్‌కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు.



## ఏఎంపఎల్ కళాశాలలో ఆటల పోటీలు

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక ఏఎంఏఎం కళాశాలలో జిల్లా స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం సందర్భంగా అమరావతి ఛాంపియన్షిప్ కప్ 2026 పోటీల ప్రారంభోత్సవం ఈ నెల 8న ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి ఈ ముగింపు ఉత్సవాలు సోమవారం కళాశాలలో నిర్వహించడం జరిగింది బాస్కెట్బాల్,కోకో, అథ్లెటిక్స్ పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఆటలు ఎంతో కీలకమైనవని విద్యార్థికి మానసిక నైపుణ్యం బాగా ఉండి వారు ఎంతో ఆరోగ్యంగా ఉల్లాసవంతంగా ఉంటారని క్రీడలు విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఉన్నత ఉద్యోగాలను కల్పించే అవకాశం ఉంటుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి శైలజ కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు ప్రిన్సిపాల్ బివిస్ సాగర్ పాలకవర్గ సభ్యులు వాసిరెడ్డి బాలకృష్ణ సూపర్డెంట్ అనురాధ లను సాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనకాపల్లి జిల్లా స్కూల్స్ కళాశాల నుండి విద్యార్థులు బాస్కెట్బాల్ కోకో అథ్లెటిక్స్ పోటీలలో చాలా ఉత్సాహవంతంగా పాల్గొన్నారు విజేతలకు కళాశాల అధ్యక్ష కరస్పాండెంట్ లు శ్రీధర్రాల కృష్ణ పేర్రాజు పెంటకోట వెంకట రామారావు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అలాగే పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డే అప్పారావు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కొణతాల స్వామి నాయుడు వివిధ స్కూల్ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 13న రాష్ట్రస్థాయి గ్రాప్లింగు రెజ్లింగ్ పోటీలు

**అనకాపల్లి జయ జయహే**



ఆంధ్రప్రదేశ్ గ్రా ప్లింగు కమిటీ ఆధ్వర్యంలో అనకాపల్లిలో గవరపాలెం గల వివి రమణ రైతు భారతి కళ్యాణ మండపంలో ఈ నెల 13వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి ఆరవ గ్రాప్లింగ్ కుస్తీ పోటీలు ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై అదే రోజు రాత్రి తో ముగిస్తాయని రాష్ట్ర అధ్యక్షులు ఎంవి మాణిక్యాలు (ఒలింపియన్) ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలకు స్టేట్లో గల అన్ని జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని వివిధ కేటగిరీలో జరుగు సబ్ జూనియర్ జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో ఈ పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో గెలుపొందిన వారిని ఈనెల 21 నుంచి 23 వరకు ఉత్తరాఖండ్లోని జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగు,రెజ్లింగ్ పోటీలలో మన రాష్ట్రం నుండి కూడా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు

# పాలిటెక్నిక్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

**అనకాపల్లి జయ జయహే**




పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు స్థానిక కసింకోట గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని న్ని నిర్వహించారు ఆర్ఈ సి ఎస్ స్వాధీనం చేసుకున్న ఏపీ ఈ పి డి సి ఎల్ కళాశాల నిర్వహణ బాధ్యత కూడా తీసుకొని మర్జింగ్ పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా నెలవారి జీవితాలు మంజూరు చేయాలని ప్రధానంగా ఏఐసిటిఈ నిబంధనల ప్రకారం 2016 స్కేల్స్ అమలు చేయాల్సి ఉందని కనీసం 2006 ప్రకారం వేతనాల నిర్ణయించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు అక్రమ పద్ధతిలో కుదించిన జీతాలను పునరుద్ధరణ చేయాలని తమకు రావలసిన డి ఎ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరుతున్నారు పాలిటెక్నిక్ విద్యావ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి చర్చలు జరిపి పరిష్కరించాలని వారి విజ్ఞప్తి చేశారు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని న్యాయమైన హక్కులను కల్పించాలని అంటూ నినాదాలు చేస్తూ దీక్షలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పలు ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు



## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

**పాయకరావుపేట జయ జయహే ఆగస్ట్ 10**

పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలో రైతులకు సోమవారం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ అధికారులు కిసాన్ మేళా నిర్వహించారు. రాబోయే ఎల్నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో తేలిక రకాలైన ఎం టి యూ -1224, ఆర్ ఎన్ ఆర్ -15048 లను కొంచెం ఆలస్యమైన సాగు చేసుకోవవచ్చని బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బిసిటి శాస్త్రవేత్తలు కొర్ర శైలజ, శ్రీ హరి అధికారులు పాల్గొన్నారు. ఆలస్యంగా వరి వేసుకునేటప్పుడు నాట్ల కన్నా ఎదవరి సాగు చేయడం మేలని వివరించారు. యూరియా, పొటాష్ వంటి రసాయన ఎరువులను వీలైనంత మేర తగ్గించుకొని, జీవన ఎరువులు వాడడం నేలకి, పంటకి మంచిదని జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె. ఝాన్సీ లక్ష్మి వివరించారు. ప్రస్తుతం ఎరువుల పంపిణీ విధానం, మరియు అందుబాటులో ఉన్న వరి రకాలను ఇంచార్జ్ ఏడి కె. ఉమా ప్రసాద్ వివరించారు. వ్యవసాయ అధికారి జి సుగుణ, సేంద్రీయ వ్యవసాయం, పంటల బీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆది నారాయణ, సుగుణ, సరోజినీ,అప్పారావు, రాజకమల్, ఏఈఓలు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఛలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండి

**పాయకరావుపేట జయ జయహే ఆగస్ట్ 10**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు తెలిపారు. సోమవారం మండలంలోని కుమారపురం, పెద్దూరు గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్జున రావు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరసనలు, జిల్లాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పాదయాత్రలు. రోజుకొక ప్రజా సమస్యను ప్రధానంగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించడం. సెప్టెంబర్ 1 ఢిల్లీలో జరిగే “ఛలో ఢిల్లీ” కార్యక్రమంలో ప్రజలు, రైతు కూలీలు, కార్మికులు, పార్టీ అనుబంధ సంఘాలు, పార్టీ సానుభూతిపరులు, పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు శాఖ కార్యదర్శి వీరబ్బాయి, రమణమ్మ, రామచంద్ర, విశ్వేశ్వరరావు, తమ్మియ్యరాజు, ముత్తు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## రైతు, కార్మిక సంఘాలు జైల్ భరో

### నాయకులు అరెస్టు, విడుదల

**అడ్డరోడ్డు జయ జయహే**

భారత ప్రభుత్వం అమెరికా తో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, అడ్డు రోడ్డు లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జలపతల పెట్టిన ర్యాలీ ని పోలీసులు అడ్డుకొని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ,సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రాజేష్ లను పోలీసు అరెస్టు చేసి అడ్డు రోడ్డు లో గల పోలీసు సర్కిల్ స్టేషన్ కు తరలించారు, అనంతరం జైల్ భరో కార్యక్రమం లో పాల్గొన్న వారందరూ సర్కిల్ స్టేషన్ కు ర్యాలీ గా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికా తో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కారణంగా అమెరికా నుండి పత్తి, వేరుశెనగ, మొక్కజొన్న,బాదం,పిస్తా వంటి వ్యవసాయ క ఉత్పత్తులతో పాటు చికెన్ కూడా భారతదేశంలో దిగుమతి చేస్తారని దీని కారణంగా భారతదేశంలో రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక మార్కెట్ లేక వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయి రైతులు వ్యవసాయానికి దూరమౌతారని తెలిపారు, దీని కారణంగా రైతులతో పాటు, ఆహార ధాన్యాలు ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూడా తీవ్రంగా ఇబ్బందులు పడతారని తెలిపారు.వెంటనే భారత దేశం వ్యవసాయం, రైతాంగం యొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అమెరికా తో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్ బాబు,కె.దేవుళ్ళు,బి.రాము,వై.నవీన్,జీ.రమణ,కె.ప్రసాద్, ఎం.నాని,బి.నూకరాజు,పి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com